## దసరా నవరాత్రి ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



**కర్నూలు విద్య, అక్టోబర్ 3, ప్రభాతవార్తః**
కర్నూలు నగరంలోని వన్‌టౌన్ నందు ఉన్న శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో (చిన్న అమ్మవారి శాల) ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి వేడుకల ప్రారంభ పూజ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ దంపతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దేవి శరన్నవరాత్రి ప్రారంభ వేడుకలు సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ టీజీ వెంకటేష్ దంపతులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు మాట్లాడుతూ నగరంలో దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ఈదేవి శరన్నవరాత్రి వేడుకలు ప్రజలందరి జీవితాల్లో ఉన్నత వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో టీజీ రాఘవేంద్ర, ఆర్యవైశ్య నాయకులు వాయుగండ్ల సుబ్బారావు, శేషగిరి శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన.. వలసలు..!

**- నౌలకల్‌లో 50కుటుంబాలు దూరప్రాంతాలకు వలస**
**- పండుగ తర్వాత ఖాళీ అవుతున్న గ్రామాలు**

**పెద్దకడుబూరు, అక్టోబరు 3, ప్రభాతవార్త**
పెద్దకడుబూరు మండలంలో వలసలు మొదలయ్యాయి. గ్రామాల్లో పనులు ఉన్నా ఆశించిన స్థాయిలో కూలీలు లేకపోవడంతో కుటుంబ పోషణ భారమై ఉపాధి కూలీలు సుదూర ప్రాంతాలకు మూటాముళ్లే సర్దుకుని పిల్లాపాపలతో వలస బాట పడుతున్నారు. గురువారం మండల పరిధిలో నౌలకల్ గ్రామానికి చెందిన 50కుటుంబాలు వలస వెళ్లారు. అలాగే దసరా పండుగ తర్వాత చాలా గ్రామాల్లో వలసలు వెళ్లేందుకు కూలీలు సిద్ధమయ్యారు. దీంతో గ్రామాలు ఖాళీ అవుతున్నాయని అంతలోపు అన్నిగ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభించి కూలీలకు పనికి తగ్గ వేతనం అందేలా అధికారులు చర్యలు తీసుకుంటే వలసలను నివారించవచ్చని ఆయా గ్రామాల ప్రజలు వాపోయారు. ఉపాధి కూలీలకు వెళ్లినా తమకు పనికి తగ్గ వేతనాలు రావడం లేదని అందుకే దూరప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తుందని పలువురు కూలీలు తెలిపారు. వలసల దృష్ట్యా ఉపాధి హామీ పథకం అధికారులు మేల్కొని వలసల నివారణకు ఇప్పటినుండే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## శ్రీశైలంలో వైభవంగా ప్రారంభమైన.. దసర ఉత్సవాలు..!




**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్03, ప్రభాతవార్త**
శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో గురు వారంనాడు దసర ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలు 10 రోజుల పాటు ఈ మహోత్సవాలు జరుగనున్నాయి. సంప్రదాయాన్ని అనుసరించి శాస్త్రోక్తంగా నిర్వహించబడే ఈ ఉత్సవాలలో ప్రతిరోజు శ్రీఅమ్మవారికి నవదుర్గ అలంకరణలు, ప్రత్యేక నవావరణ పూజలు, స్వామిఅమ్మవార్లకు వవాహనసేవలు, చండీహోమం, రుద్రహోమం, జపములు, పారాయణలు జరిపించబడు తునా ్నయి. ఉత్సవ నిర్వహణలో బాగంగా ముందుగా శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహణా దికారి డి.పెద్దిరాజు దంపతులు, ఉభయ దేవాలయాల ప్రదానార్చకులు, స్థానాచా ర్యులు, అర్చకస్వాములు, వేదపండింతులు, అదికారులు, ఆలయ ప్రవేశం చేసారు. సంప్రదాయబద్ధంగా పసుపు, కుంకుమలు, ఫలపుష్పాదులతో ఆలయ ప్రవేశం చేయడం జరిగింది. ఈ ఉత్సవాలకు నాందిగా ఉదయం 8.00 గంటలకు అమ్మవారి ఆలయ మండపంలో యాగశాలప్రవేశం, గణపతి పూజ, దీక్షాసంకల్పం, కంకణపూజ, కంకణధారణ, ఋత్విగ్వరణం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అనంతరం అమ్మవారి యాగశాల, స్వామివారి యాగశాల పలు పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కాగా ఉత్సవ సంకల్పం, గణపతిపూజ, కంకణపూజ కంకణదారణ, ఋత్విగ్వరణం, అమ్మవారి యాగశాలలో కార్యక్రమాలు, స్వామివారి యాగశాలలో కార్యక్రమాలు, రుద్రహోమం, చండీహోమం, కుమారిపూజ, జపపారాయణలు, శ్రీశైలఖండ పారాయణ, పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.




**శైలపుత్రి అలంకారం:** ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారంలో భాగంగా సాయంకాలం శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తిని శైలపుత్రి స్వరూపంలో అలంకరింపజేయడం జరిగింది. ద్విభుజాలను కలిగిన ఈదేవి కుడచేతిలో త్రిశూలాన్ని, ఎడమ చేతిలో పద్మాన్ని దరించి ఉంటుంది. నవదుర్గలలో ప్రథమ రూపమైన ఈదేవిని పూజించడం వల్ల విశేష ఫలితాలు కలుగడంతోపాటు సర్వత్రా విజయాలు లబిస్తాయని చెప్పబడుతోంది. ముఖ్యంగా ఈదేవి ఆరాధన వలన కోరికలు సిద్ధిస్తాయని, ముత్తైదువులకు ఐదవతనం వృద్ధి చెందుతుందని చెప్పబడుతోంది.



**భృంగివాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు:**
ఈ ఉత్సవాలలో భాగంగా శ్రీస్వామి అమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా గురువారంనాడు భృంగివాహనసేవ జరిపించబడింది. ఈ వాహనసేవలో శ్రీస్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరిపంజేసి భృంగివాహనంపై వేంచేబు చేయించి పూజాదికాలు చేయబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ డి.పెద్దిరాజు, అర్చకస్వామలు, అదికారులు, భక్తులు శ్రీస్వామి అమ్మవార్లను తిలకించి పునితులైయ్యారు.





## వరద బాదితుల కోసం.. నిత్యం శ్రమిస్తున్న మంత్రి

**నంద్యాల, అక్టోబరు 3, ప్రభాతవార్తప్రతినిధి**
వరదబాదితులను కోసం మంత్రి ఫరూక్ నిత్యము శ్రమిస్తు నాల్గవ సారి బాదితుల సహాయార్థము మంఒత్రి లోకేష్‌కు గురువారము చెక్కును అందించారు. రాష్ట్రంలో వరద వల్ల విజయవాడ మహా నగరుము అతలాకుతలము అయింది. దీనికి బాదితులను అదుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు నివ్వడముతో వారిని అదుకోవాలని రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ పిలుపు నిచ్చారు. దీనితో నంద్యాల నియోజక వర్గంలోని ప్రజలు అదికారులు, ప్రజాప్రతినిదులు ఇతరు స్వచ్ఛందముగా ముందుకు వచ్చి ఫరూక్‌కు చేయూత నిచ్చి బాదితుల కోసం అండగా నిలుస్తునా ్నరు. అందులో బాగంగా మూడు విడతలుగా మంత్రి చెక్కులను ముఖ్యమంత్రికి అందించారు నాల్గవ విడత రాష్ట్ర మంత్రి నారాలోకేష్‌కు చెక్కును అందించారు. నాల్గవ విడత రూ 392000 చెక్కునుమంత్రి అందించారు. ఈసందర్భముగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ విజయవాడ వరద బాదితుల కోసం వారిని అదుకోవాలని పిలుపు నివ్వడముతో నంద్యాల ప్రజలుముందుకు వచ్చిన వారి వంతు అర్థిక సహాయాన్ని చెక్కు రూపములో అంద చేయడము జరిగిందని ఈ 392000 రూపాయలవిలువ గల చెక్కును నాలుగోవసారి మంత్రివర్యులు నారాలోకేష్ అందించడము జరిగిందని చెప్పారు. అలాగే ఇంకా ప్రజలు ముందకు వచ్చి వరద బాదితులను అదుకోవాలని అవసరముఎంతైనా ఉందని చెప్పారు.





## ఇసుకాసురులు.. ఎవరు..!?

**- యధేచ్ఛగా ఇసుక తరలింపు**
**- ఈ ఇసుక మాఫియా తెరవెనుక ఎవరున్నారు..?**
**- నాయకులే కాదు ఓ అధికారి పేరు కూడా వినిపిస్తుంది..**
**- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు**

**గత వైసిపి ప్రభుత్వ పాలనలో పేదప్రజలు ఇల్లు నిర్మాణం చేసుకోవాలంటే రూ.వేలు చలానా కట్టి ఇసుక తీసుకోవాల్సిన దుస్థితి ఉండేది. ప్రతి పేదోడి సొంతింటి కల నెరవేరాలనే ఉద్దేశ్యంతో తెలుగుదేశం ప్రభుత్వం పేదప్రజల కోసం ఇసుక అందుబాటులో ఉండాలనే ఉద్దే శ్యంతో గ్రామాల్లోని వాగులు, వంకల్లో ఇసుకను ఉచితంగా తరలించుకుని ఇళ్ల నిర్మాణం చేసుకోవచ్చని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అదేవిధంగా ఇసుక డంపులను ఏర్పాటు చేసి తక్కువ ధరకే ఇసుక విక్రయం అందిస్తుంది ప్రభుత్వం. ప్రభుత్వం గ్రామాల్లో ఉచితంగా ఇసుక తరలించుకుని ఆదేశాలు ఇచ్చింది కానీ దానికి విరుద్ధంగా వంకలు, వాగుల్లో ఉన్న ట్రాక్టర్ యజమానులు ఇసుకను సొమ్ము చేసుకుంటున్నారు.**

**ఆదోని, అక్టోబరు 3, ప్రభాతవార్త**
ఆదోని నియోజకవర్గంలో కొన్ని గ్రామాల నుండి ట్రాక్టర్ యజమానులు నిబంధనలకు విరుద్ధంగా ఆదోని పట్టణానికి ఇసుక తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ ఆదేశాలు మాకేం వర్తించవు అన్న విధంగా ట్రాక్టర్ యజమానులు ఆదోని పట్టణానికి ఇసుక తరలించి వారి వాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఇసుక తరలించి సొమ్ము చేసుకునేందుకు కూటమి ప్రభుత్వంలోని ఒక నాయకుడికి ప్రతి నెల మామూలు ఇచ్చి ఈ ఇసుక దందా కొనసాగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండ ఓ ప్రభుత్వ ఉద్యోగి కూడా నెల మామూలు తీసుకుంటున్నట్లు వాయిస్ రికార్డు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అధికారికి నెల మామూలు ఇచ్చిన వాహనాలను వదిలేస్తూ వారికి లెక్క చెప్పని వాహనాలను మాత్రమే టార్గెట్ చేసి పట్టుకుంటున్నారని మిగతా వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఏదేమైనా రూ.వేలకు వేలు జీతాలు తీసుకుంటూ ఇలాంటి కక్కుర్తి పని ఏంటి అని వాహన దారులు మండిపడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలించి సొమ్ము చేసుకుంటుంటే రెవెన్యూ అధికారులు మాత్రం మాకేం పట్టలేదు అన్నవిధంగా చోద్యం చూస్తున్నారు తప్ప ఇప్పటివరకు ఒక్క వాహనంపై కూడా దాడులు చేసి కేసులు ఎందుకు నమోదు చేయలేదని ఈ విధంగా దాడులు చేయకపోవడం వల్ల రెవెన్యూ అధికారులకు కూడా ఏమైనా ముడుపులు ఇస్తున్నారా..? అనే పలు అనుమానాలకు దారితీస్తుంది. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహిస్తారో లేదో వేచిచూడాలి.

## ఓట్ల కోసమేనా..!

**: వారి పనులు ఎప్పుడు చేయాలి ..**
**: ఎమ్మెల్యే గిత్తా జయసూర్య సరికొత్త అలోచన..**

**నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య సరికొత్త అలోచన చేశారు. తనను ఎన్నుకున్న ప్రజలందరి సంక్షేమం కోసం పనులు చేయాలనుకున్నా గతంలో నిర్ణయిం చబడిన నిబంధనల మేరకు పాలనలో రెండు మండలాల ప్రజల విషయంలో ముందుకెళ్లడం లో కొన్ని పాలనా పరమైన సమస్యలు వస్తున్నవి. అది ఏమిటంటే ...**



**నందికొట్కూరుటౌన్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :**
నందికొట్కూరు నియోజకవర్గానికి సంబంధించి అరు మండలాలు ఉంటే నాలుగు మండలాలకు సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాలు, పోలీసుస్టేషన్ నందికొట్కూరు నియోజకవర్గం కిందకు వస్తుంటే మరో రెండు మండలాల పాలన అత్మకూరు నియోజకవర్గం కిందకు వస్తున్నాయి. నందికొట్కూరు నియోజకవర్గంలో నందికొట్కూరు, మిడుతూరు, పగిడ్యాల, జూపాడుబంగ్లా, పాములపాడు, కొత్తపల్లె మండలాలు ఉన్నవి. అయితే పాములపాడు, కొత్తపల్లె మండలాలకు సంబంధించిన పాలనా పరమైన పనులన్నీ అత్మకూరు డివిజన్‌లో జరుగుతున్నవి. నందికొట్కూరు నియోజకవర్గానికి సంబంధించిన పాలనా పరమైన ఏ కార్యక్రమం నిర్వహించినా, ఏమి చేసినా అ రెండు మండలాల ప్రజలకు ఇక్కడ జరిగే కార్యక్రమాల్లో భాగస్తులు కాలేకపోతున్నారు. ఓట్ల విషయానికి వస్తే వారు నందికొట్కూరు నియోజకవర్గం కిందకు వస్తారు, పాలనా విషయానికి వస్తే అత్మకూరు పరిధిలోకి వెళ్తున్నారు. చాలా యేళ్లుగా పాములపాడు, కొత్తపల్లె ప్రజలు ఓట్లు ఇక్కడ వేస్తూ పనులు అక్కడి కార్యాలయాలకు వెళ్లి నిర్వహించుకుంటున్నారు. ఈ విషయంపై నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య సరికొత్త అలోచన చేసి గురువారం ఈ విషయానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. నియోజకవర్గంలో ఉన్న నందికొట్కూరు, పగిడ్యాల, మిడుతూరు, జూపాడుబంగ్లా, పాములపాడు, కొత్తపల్లె మండలాలన్నింటికీ నియోజకవర్గ కేంద్రమైన నందికొట్కూరులోనే అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు శాంతిభద్రతల సంరక్షణలో భాగంగా పోలీసుశాఖకు సంబంధించిన స్టేషన్ కూడా ఇక్కడే ఉండాలన్నారు. అరు మండలాల ప్రజలకు సంబంధించిన సేవలన్నీ ఒకచోట ఉండాలని డిమాండ్ చేశారు. గతంలో నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యేలుగా పని చేసిన వారే ఈ పనులు చేయించి ఉంటే బాగుండేదన్నారు. ఈ దిశలో వారు ఎందుకు అలోచించలేదో వారికే తెలియాలన్నారు. ఓట్ల కోసమేనా మేము, ఇలా అయితే వారి పనులు చేసేదెప్పుడని ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. అరు మండలాల పాలన అంతా ఒకే గొడుగు కిందకు తేవాలని, ప్రభుత్వ శాఖలతో పాటు పోలీసు శాఖ కార్యాలయం కూడా అందరికీ ఒకచోట ఏర్పాటు చేయాలని తాను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానన్నారు. ఎమ్మెల్యే జయసూర్య నిర్ణయం పట్ల తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉపాది హామీ పనుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి



**నంద్యాల, అక్టోబరు 3, ప్రభాతవార్తప్రతినిధి**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీన ఉపాదిహామీ పథకము కింద నిర్దేశించిన పనుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి యంపిడివోలు ఎపిలు ,క్షేత్రస్థాయి సిబ్బందిని అదేశించారు. గురువారము కలెక్టరేట్‌లోని ఎన్‌ఐసి వీడియో కాన్ఫరెన్సు హాల్ నుండి ఉపాది హామీ పథకము కింద నిర్దేశించిన లేబర బర్జెట్ హార్టికల్చర్ అవెన్యూ ప్లాంటేషన్ పనులు సంస్థాగత ప్లాంటేషన్ పనులు బ్లాక్ ప్లాంటేషన్ పనులు ఫారం ఫండ్స్ రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ పనులు పశుసంపద షెడ్లు ట్రెంచ్ పనుల ప్రగతి లక్ష్యాలపై డ్వామా పిడి జనార్దన్‌రావు కలసి వీడియో కాన్ఫరెన్సు ద్వారా క్లస్టర్ల వారిగా సమీక్షించారు. ఈసందర భ్రముగా కలెక్టరు మాట్లాడుతూ ఉపాదిహామీ పథకము కింద నిర్దేశించిన పనుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి గడువులోగా పూర్తి చేయాలని యంపిడివోలు ఎపిలో క్షేత్రస్థాయి సిబ్బందిని అదేశించారు. లేబకర్ బర్జెట మొబలైజేషన్ లో నందికోట్కూరు దొర్నిపాడు జూపాడెఉబంగ్లా అవుకు ఉయ్యాలవాడ, తదితర మండలాలులక్ష్య సాదనలో వెనుకబడి వున్నాయన్నారు. ఉపాది హామీ కింద అన్ని పారామీటర్లలో దిగువ స్థానంతో ఉన్నాయని క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకొని కేటాయించిన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. గత వారం లక్ష్యసాదనలోపై తీవ్రంగా చెప్పినప్పటికి పురోతగి కనబడడం లేదన్నారు. హార్టికల్చర్ కింద గడివేముల దొర్నిపాడు సంజామల కొలిమిగుండ్ల ప్యాపిలి డోన్ బేతంచెర్ల మండలాలు వెనుకబడి ఉన్నాయని ఏదో కారణాలు చెప్పితప్పించుకోవడము పరికాదన్నారు. పూర్తి చేసిన పనులపై థర్డ్ పార్టితో విచారణ చేయిస్తామన్నారు. మోడల స్కూల కస్తూలరిబా స్కూలు ఇతర ప్రభుత్వ సంస్థల అవరణాల్లో సాంస్థాగత ప్లాంటేషన కింద కేటాయించిన లోగ్యాన్ని పూర్తి చేయాలన్నారు. 55ఫారం పాండ్లకుగాను 44 పూర్తి చేశారని అసంపూర్తిగా ఉన్న ఫారం పాండ్లను త్వరితగితిన పూర్తిచేయాలన్నారు. రూఫ్ టాప్ పురోగతి ఉదన్నారు. పెండింగులో ఉన్న పశుసంపద షెడ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దినసరి సరాసరి కూలి వేతన చెల్లింపులో దిగువ స్థానంలో ఉన్నామని వేతన కూలి రేటు పెంచేందుకు ప్రతి ఒక్కరు శ్రద్ధ తీసుకోవాలన్నారు.

## ప్రారంభానికి నోచుకోని అర్బన్ హెల్త్ సెంటర్



**నందికొట్కూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**
పట్టణంలో పగిడ్యాల రోడ్డులోని బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి దాదాపు రూ.1.10 కోట్లతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవానికి నోచుకోలేదని ప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ పరిధిలో 18 వేల జనాభాకు ఒక అర్బన్ హెల్త్ సెంటర్ చొప్పున విద్యానగర్‌లో ఒకటి, ఎ.బి.యం.పాలెంలో ఒకటి, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి నగర్‌లో ఒకటి మంజూరు అయ్యాయి. అర్బన్ హెల్ సెంటర్ నిర్మించిన కాంట్రాక్టర్‌కు దాదాపు రూ.30 లక్షలు ప్రభుత్వం నుండి బిల్లు రావలసి నందున అతను సంభంధిత అధికారులకు భవనాన్ని అప్పగించలేదని తెలిసింది. ప్రస్తుతం పట్టణంలోని సాయిబాబపేటలో ఇరుకైన ఇంటిలో హెల్త్ సెంటర్ ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భవనం పూర్తి అయితే వెంటనే అక్కడి మారుస్తామని వైద్యులు చెబుతున్నారు. హెల్త్ సెంటర్ ప్రారంభం కాకపోవడంతో పిచ్చి మొక్కలు పెరిగి పోయి అది అసాంఘిక కార్యాకలాపాలకు నిలయంగా మారిందని స్తానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళాలంటే మూడు కి.మీ. అవుతుందని కావున ఇప్పటికైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించాలని, ప్రజలు కోరారు.

## కనకాద్రిపల్లెలో భార్యను హత్యచేసిన భర్త



**కొలిమిగుండ్ల, అక్టోబర్3, ప్రభాతవార్త:**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని కనకాద్రిపల్లె గ్రామంలో గురువారం తెల్లవారుజామున భార్యను భర్త హత్య చేసిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కనకాద్రిపల్లె గ్రామానికి చెందిన నడిపి శ్యాంభుడు కుమార్తె శ్రీలక్ష్మిని గత పదహారు సంవత్సరాల క్రితం యాడికి మండలం కోన ఉప్పలపాడు గ్రామానికి చెందిన రాంమోహన్‌కు ఇచ్చి వివాహం జరిపించారు. అయితే వారిద్దరి మధ్య గొడవల కారణంగా శ్రీలక్ష్మి స్వగ్రామమైన కనకాద్రిపల్లెలో తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. ఇటీవల భర్త రాంమోహన్ శ్రీలక్ష్మి వద్దకు వచ్చి తరుచు గొడవ పడుతుండేవాడు. భర్త రాంమోహన్ భార్యపై అనుమానం పెంచుకుని ఈ తెల్లవారుజామున భార్య శ్రీలక్ష్మి(38) నిద్రిస్తుండగా కత్తితో నరికి హత్య చేశాడు. ఈ విషయం తెలుసుకున్న కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు ఘటన స్థలానికి చేరుకుని హత్యకు గల కారణాలను తెలుసుకున్నారు. ఈ మేరకు మృతురాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దరా ్యప్తు చేపట్టినట్లు సీఐ రమేష్‌బాబు వెల్లడించారు. కాగా మృతురాలికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

## ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయండి

**నంద్యాల, అక్టోబర్ 3,ప్రభాతవార్తప్రతినిధి**



జిల్లాలో ప్రదానమంత్రి అవాజ యోజన కింద ఇళ్ల నిర్మాణాలో అశించిన ప్రగతి కనబడడము లేదని పనితీరు మెరుగుపరచుకొని వచ్చే వారానికి పురోగతి తీసుకురావాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి హౌసింగ్ ఎఈ డిఈలను అదేశించారు. గరువారము కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్సు ద్వారా గృహనిర్మాణల పురోగతిపై సమీక్ష నిర వ్హహించారు. హౌసింగ్ పిడి వెంకటసుబ్బయ్య ఈఈఈ శ్రీహరి గోపాల తదితరులు పాల్గొన్నారు. ఈసందర భ్ముగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఉపాది పనిదినాలను అనుసందానము చేసి వచ్చ వచ్చే వారానికి గృహ నిర్మాణాల ప్రగతి తీసుకురావాలన్నారు, గృహ నిర్మాణాలన్నీ ప్రతివారము స్టేజ్ కన్వీర్షన్ స్థాయిలో ఉండాలన్నారున. వచ్చే వారానికిఒ 125 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామని చెబుతునా న్రో సంబందిత లక్ష్యంపైనేతాను సమీక్ష నిర్వహిస్తామనా న్రు అళ్లగడ్డలో 16సంజామల్లోత 10రుద్రవరములో 10అవుకులో 10శిరువెల్లల్లోబండఅత్మకూరులో 6 ప్యాపిలిలో 5 కొలిమిగుండ్లలో 5 బేతంచెర్లలో 6 నందికోటూరులో 6 దొర్నిపాడులో 5,గడివేముల 5 ఉయ్యావాడలో 5 చాగలమర్రిలో5 తదితర మండలాల్లో డిఈలు పూర్తి చేస్తామన్న ఇళ్ల నిర్మాణాలపైనే సమీక్షనున్నారున రుద్రవరము పాములపాడు గడివేముల ప్యాపిలి తదితర మండలాలు 30శాతము కన్న తక్కువగా పురోగతి ఉందని సంబందిత ఎఈ డిఈలు ప్ర్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు కాని పనులు చేయమని చెప్పడము లేదని జిల్లా ప్రగతి దిగువ స్థానంలో వున్నందునే సాకులు చెప్పకుండా ప్రగతాఇ కనబరచాలని కలెక్టరు అదికారునలు అదేశించారు. గృహనిర్మాణ లపై యంపిడిఓలు కూడ శ్రద్ధ తీసుకోవాలన్నారు. పునాది స్థాయిలో 50శాతము ఉపాది హామీ పనిదినాలురూఫ్ స్థాఇలో 40ఉపాది హామీ పనిదినాలు కల్పిస్తే వేతన రేటు కూడా పెరుగుతుంది కలెక్టరు తెలిపారు. పూర్తి అయిన ఇళ్లకు 68శాతము మేరనే వ్యక్తిగత మరుగుదోడ్లు ఉన్నాయని మిగిలిన వాటికి కూడా వెంటనే పూర్తి చేయాలన్నారు.

## ప్రారంభమైన శరన్నవరాత్రోత్సవాలు....

**- వివిధ అలంకరణల్లో దర్శనమిచ్చిన అమ్మవార్లు**



**ఆదోనిటౌన్, అక్టోబర్03, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ఆయా ఆలయాల్లో శరన్నవ రాత్రోత్సవాల సందర్భంగా అమ్మవార్లు గురువారం వివిధ అలంకరణల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా పట్టణంలోని మున్సిపల్ మైదానంలో శ్రీ విజయదశమి శరన్నవరాత్రి ఉత్సవాల సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ రాజయోగి పంచలింగేశ్వరస్వామి వారి చేతులమీదుగా శైలపుత్రిగా అమ్మవారు కొలువుదీరారు. ఈ సందర్భంగా శరన్నవరాత్రి దసరా ఉత్సవ కమిటీ సభ్యులు మున్సిపల్ మైదానంలో 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి యేడాది మాదిరిగానే ఈ యేడాది కూడా ఘనంగా అమ్మవారి నవరాత్రుల పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతిరోజూ ఉదయం సామూహిక మహా ఛండీయాగం నిర్వహిస్తూ నలుగురు దంపతులు హోమంలో కూర్చొంటారన్నారు. ప్రతిరోజూ సాయంత్రం ఏడు గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి సభ్యులు కునిగిరి నాగరాజు, నీలకంఠ, దిలీప్‌దోకా, స్వాంప్రరసాద్, ఉపేంద్ర, బసవరాజ్, అంజయ్, శ్రీకాంత్, కాశీ, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ కోలుకోలేక యువకుడు మృతి

**బనగానపల్లె, అక్టోబర్3, ప్రభాతవార్త:** మండలంలోని నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలుకూరు గ్రామానికి చెందిన ఓ యువకుడు చికిత్స పొందుతూ కోలుకోలే మృతి చెందినట్లు నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య గురువారం తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు గ్రామానికి చెందిన చాకలి నాగరాజు కుమారుడు చాకలి నాగభరత్(20) పదవ తరగతి వరకు చదువుకుని మినరల్ వాటర్ సప్లయ్‌లో పనిచేస్తున్నాడు. అయితే నాగభరతుడు పనికి వెళ్లకుండా ఇంట్లో ఉండడంతో తండ్రి నాగరాజు పనికి వెళ్లాలని లేదా చదువుకోమని చెప్పడంతో మనస్థాపానికి గురైన నాగభరతుడు గతనెల 20వ తేది రాత్రి గ్రామంలోని హైస్కూల్ వద్ద పురుగుల మందు తాగాడన్నారు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక బుధవారం మృతి చెందాడన్నారు. మృతుడి తండ్రి నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలిపారు.

## పసుపు కుంకుమతో కన్యకాపరమేశ్వరి అలంకారం

**- ప్రారంభమైన శరన్నవరాత్రోత్సవాలు....**
**- వివిధ అలంకరణల్లో దర్శనమిచ్చిన అమ్మవార్లు**

**ఆదోనిలీగల్, అక్టోబర్03, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ఆయా ఆలయాల్లో శరన్నవ రాత్రోత్సవాల సందర్భంగా గురువారం అమ్మవార్లు వివిధ అలంకరణల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పసుపు కుంకుమతో సుందరంగా అలంకరించారు. వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి అమ్మవారిని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఘనంగా అమ్మవారి నవరాత్రుల పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలిపారు.

## ప్రమాదానికి గురైన గోమాతకు చికిత్స చేయించిన బీజేపీ కార్యవర్గ సభ్యుడు

**బనగానపల్లె, అక్టోబర్3, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని పెట్రోల్‌బంకు సర్కిల్ నందు ప్రైవేట్ లారీ గోమాతను(ఆవును) ఢీకొన్న సంఘటన చోటు చేసుకుంది. సంఘటన స్థలంలో ఉన్న నంద్యాల జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు శరత్ చంద్రకుమార్ గమనించి వెంటనే గోమాతను పశువైద్యశాలకు తరలించి చికిత్స అందించడం జరిగింది. అలాగే స్థానిక గ్రామ పంచాయతీ మరియు పోలీసులకు సమాచారం తెలియజేసి యాగంటి క్షేత్రం సమీపంలో ఉన్న బుర్ర వెంకటేశ్వర్లు నిర్మించిన గోశాలలో ఈ గోమాతను శరత్ చంద్ర కుమార్ విడిచిపెట్టడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు శరత్ చంద్ర కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు

**వెల్దుర్తి,అక్టోబర్3,ప్రభాతవార్త**



మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని అమ్మవారిశాలలో గురువారం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈనెల 3నుంచి 13వ తేది వరకు శరన్నవరాత్ర మహోత్సవాలు ఆర్యవైశ్య సంఘం, కార్యవర్గసభ్యులతో కలిసి నిర్వహిస్తున్నట్లు ఆపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు తెలిపారు.అమ్మవారు నిత్యం ఒక అలంకారంలో ఈ నవరాత్రుల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా తిరివీధి రాంప్రసాద్, వంశీధర్,తిరివీధి నారాయణ శెట్టి,తిరివీధి వెంకటరమేష్,మోచర్ల అనంతమ్మ శెట్టి కుమారులు,మోచర్ల వెంకటరమణయ్య కుమారులు అర్చన సేవా భక్తులుగా కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారికి అర్చకులు వై.విశ్వనాథశర్మ అర్చకత్వమున ప్రత్యేక పూజలు చేశారు.భక్తులకు తిరివీధి వెంకట రమేష్,ఒంగోలు సాయిప్రసాద్(పోస్టల్),కందగడ్ల శకుంతలమ్మలు విందు దాతలుగా వ్యవహరించి విందును ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో ఆపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు,తిరివీధి రాంప్రసాద్,వంశీధర్,తిరివీధి నారాయణ శెట్టి,తిరివీధి వెంకటరమేష్,సముద్రాల వెంకటేశ్వర్లు,అత్తులూరి సుబ్రహ్మణ్యం,అత్తులూరి సుధాకర్,టి.వి.కిషోర్,సముద్రాల సురేష్‌బాబు,తిరివీధి వెంకట సుధీంద్ర,ఎ.క్రిష్ణకిరణ్(ఏపి ఆర్యవైశ్య మహాసభయువజనసంఘం జనరల్ సెక్రటరీ),వెల్దుర్తి ఆర్యవైశ్యసంఘం కార్యవర్గ సభ్యులు ఒంగోలు సాయిప్రసాద్,ఎ.కళ్యాణ్,ఐడియా శివ,సంపత్,శ్రీధర్, కొత్రాకాంత్,గోల్డ్‌శేషు,సంతోష్,అమ్మవారిశాల శీను తదితరులు పాల్గొన్నారు.

**-బాలాత్రిపుర సుందరీదేవి అలంకారంలో భువనగాయత్రీ అమ్మవారు..**

వెల్దుర్తి పట్టణ సమీపంలో కర్నూలు రోడ్ నందు జాతీయరహదారి ప్రక్కన వెలసిన భువన గాయత్రీ శక్తి పీఠం ఆలయంలో గురువారం దేవినవరాత్రుల సందర్భంగా భువనగాయత్రీ అమ్మవారు బాలాత్రిపుర సుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.పీఠాధిపతి బాలక్రిష్ణస్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు,భువనగాయత్రీ యజ్ఞం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డ్ సభ్యులు జూలకంటి రఘునాథ్‌రెడ్డి, లక్ష్మీసరోజ, జగదీష్,రమణాచారి, హరిసింహా నాయుడు, రమణాచలం,హరినాథ్,ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## 60 అడుగుల రోడ్డు నిర్ణయాన్ని వెనికి తీసుకోవాలి

**ఎమ్మిగనూరు. అక్టోబర్03ప్రభాతవార్త:**

ఎమ్మిగనూర్ పట్టణంలోని మహబుబ్ నగర్ కాలని నందు మాస్టర్ ప్లాన్ ద్వారా వేస్తున్న 60 అడుగుల రోడ్డును వెనికి తీసుకోవాలని కాలనీ వాసులు మునిసిపల్ కమిషనర్‌కు వినితి పత్రమును గురువారం స్థానిక మునిసిపల్ కార్యలయములో ఇచ్చారు. ఈసందర్భంగా కాలని వాసులు మాట్లాడుతూ దాదాపుగా 15 ఏళ్ల క్రింతము మేము ఫ్లాట్లును కోనుగోలు చేశామని వాటిలో 110,110ఏ,111, సర్వేనెంబర్ల నందు ఉన్నాయిని ఎంతోమంది లోన్లు, అప్పలు ద్వారా షెడ్లును నిర్మించుకోన్నామని ఈ రోడ్లులో 30,24 అడుగులలో ఉన్నాయిని కాని ఇక్కడ ఎటువంటి భారీ వాహనాలు కానీ జనసంచరాలు కానీ ప్రయాణించడంలేదని ఈ ఫ్లాట్లుకు 100 మీటర్లు దూరంలో ఎమ్మిగనూరు కర్నూలు 100 అడుగుల రహదారి, వయా ఎమ్మిగనూరు, గూడూరు రోడ్డు 100 అడుగుల రహదారులు ఉన్నాయిని గతంలో కూడా మాకు ఎలాంటి సమాచారం లేకుండా ఫ్లాట్లులును కోనుగోలు చేశామని కావున్నా మునిసిపల్ కమిషనర్ మాస్టర్ ప్లాన్‌లో ఉన్న 60అడుగుల రోడ్డును తీసువేయాలని వారు కోరారు. మునిసిపల్ కమిషనర గంగిరెడ్డి వినితి పత్రమును పరిశీలించి పై అధికారులుకు తెలియజేస్తమని తెలిపారు. ఈకార్యక్రమములో మాదిగ ఉద్యోగుల సమాఖ్య తాలుకా కమిటి అధ్యక్షులు సుధాకర్, కార్యదర్శి దేవిపుత్రలు తదితరులు పాల్గోన్నారు.

## శైలపుత్రి అలంకరణలో శ్రీ చౌడేశ్వరిమాత

**బనగానపల్లె, అక్టోబర్3, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి దేవస్థానం నందు గురువారం నుంచి దేవిశరన్నవరా త్రి ఉత్సవాలను ప్రారంభైమనట్లు ఆలయ ఈవో జి.కామేశ్వరమ్మ, ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారుమ మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారిని ప్రాత:కాలం నందే మేల్కొపి ప్రాత:కాల అర్చన, అభిషేకాధి విశేష పూజలు నిర్వహించామన్నారు. అనంతరం యాగశాలలో ఆలయ వేదపండితులు, అర్చకుల ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యవహచన, అంకురార్పణ, కలశస్థాపనాధి, క్రతువులు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా అమ్మవారి ఉత్సవమూర్తి మొదటి రోజు శైలపుత్రి అలంకారంలో భక్తులను అనుగ్రహించారన్నారు. సాయంకాలం ప్రాకార రథోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమాలను ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి జి.కామేశ్వరమ్మ, ఆలయ మాజీ చైర్మన్ కుమార్‌రెడ్డి పాల్గొని భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మొదలైన దసరా శరన్నవరాత్రులు

**- ప్రత్యేక అలంకరణలో వాసవీ అమ్మవారు**



**గడివేముల, అక్టోబర్03, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని అమ్మవారిశాలలో గురువారంనాడు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆర్యవైశ్య సోదర సోదరీమణులు అందరూ కలిసి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభోత్సవంలో భాగంగా మొదటగా పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రయిజ శుద్ధ పాడ్యమి హస్తా నక్షత్రమున మొదటిరోజు శ్రీమత్ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ అలంకరణలో అమ్మవారి జీవిత చరిత్ర ఉట్టిపడేటట్లు, కళ్లకు కట్టినట్లు కనబడే విధంగా జీవిత చరిత్ర అందరికీ తెలిసేవిధంగా పోస్టర్లను ఉంచి ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకులు వసంతలక్ష్మి, అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, షోడోపచారములు, కలశ స్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వాసవీ మాత కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. చివరగా మహా మంగళహారతి ఇచ్చి ఈర్థ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బి.మధుసూదనగుప్త, ఉపాధ్యక్షులు ఆర్.సతీష్‌కుమార్, ఎన్.మల్లికార్జున, కార్యదర్శి సి.వి.రమణయ్య, కోశాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, ఉప కార్యదర్శి సురేష్‌కుమార్, సలహాదారులు బుజ్జయ్య, ఈపూరి పద్మనాభయ్య, శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య సోదర సోదరీమణులు, యువీ, యువకులు, పిల్లలు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పనిచేసిన వారికి న్యాయం జరుగుతుంది

**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 3, ప్రభాతవార్తః**



పార్టీ కోసం పనిచేసిన వారికి న్యాయం జరుగుతుందని కర్నూలు టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో కర్నూలు నగరానికి చెందిన తెలుగు మహిళా అధ్యక్షురాలు షేక్ ముంతాజ్‌కు ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో షేక్ ముంతాజ్ టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డిని, వై నాగేశ్వర్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్లు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి మాట్లాడుతూ షేక్ ముంతాజ్‌కు ఏపీ టూరిజం డైరెక్టర్‌గా, సివిల్ సప్లయి కార్పొరేషన్ డైరెక్టరుగా మహేష్‌కు పదవులు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పార్టీని అధికారంలోకి తేచ్చేందుకు ముంతాజ్, మహేష్‌లుచేసిన కృషికి, కష్టానికి తగిన ప్రతిఫలం లభించిందన్నారు. పదవికి వన్నెతీసుకురావాలని వారిని కోరారు. ఈసందర భ్ంగా షేక్ ముంతాజ్ మాట్లాడుతూ తనకు పదవి రావడం కోసం సహకరించిన మంత్రి టీజీ భరత్‌కు, టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షుడు పి తిక్కారెడ్డికి, కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజుకు ఎమ్మెల్యేలు కెఇ శ్యాంకుమార్‌కు, బొగ్గుల దస్తగిరికి, బివి జయ నాగేశ్వర్‌రెడ్డికి,నియోజకవర్గ ఇంచార్జీలు మీనాక్షి నాయుడుకు, వీరభద్ర గౌడ్‌కు ఎస్ రాఘవేంద్రరెడ్డి కి ప్రత్యే క ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంటు బిసిసెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు, షేక్షావలి, షమీ బాష, శ్రీదేవి, లలిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు

**చాగలమర్రి,అక్టోబర్ 3,ప్రభాతవార్త:** రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాశాఖ అధికారి రంగనేతాజీ తెలిపారు. గురువారం మండల పరిధిలోని పెద్దవంగలి, చిన్నవంగలి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏవో మాట్లాడుతు రైతులు మంచి యాజమాన్య పద్ధతులు పాటించి సస్యరక్షణ చర్యలు తీసుకుంటూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే విధంగా రైతులకు సలహాలు సూచనలు ఇస్తున్నామన్నారు. వరి, మొక్కజొన్న, పసుపు, అరటిలో వచ్చే పురుగు తెగుళ్ళ నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం పశువైద్యాధికారి డిపో మాట్లాడుతు పశువులలో పోషణ టీకాల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి జడ్పీహైస్కూల్ క్రీడాకారులు



**చాగలమర్రి,అక్టోబర్ 3,ప్రభాతవార్త:**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మనిషా, ప్రజిత, కిరణ్ అత్యంత ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని ప్రధానోపాధ్యాయులు కోటయ్య తెలిపారు. గురువారం జరిగిన అభినంధన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు విద్యార్థులు గత నెలలో జిల్లా పరిషత్ పాఠశాల క్రీడామైదానంలో జరిగిన రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలో ప్రతిభ చాటి జాతీయ పోటీలకు ఎంపిక అయ్యారని, మూడవ తేదీ నుంచి పంజాబ్ రాష్ట్రంలో సంగూర్ నందు జరుగుతున్నటు వంటి జాతీయ స్థాయి పోటీలలో రాష్ట్ర జట్టుకు ప్రాతినత్యం వహిస్తారని ఆయన తెలిపారు.

## పగిడ్యాల ఎంపిడిఓగా పనిచేస్తూ బనగానపల్లెకు బదిలీపై వెళ్లిన బివి.రమణకు ఘనసన్మానం

**నూతనంగా పగిడ్యాల మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన సుమిత్రమ్మకు స్వాగతం**



**పగిడ్యాల, అక్టోబరు 3,ప్రభాతవార్త**

మండల అభివృద్ధి అధికారుల బదిలీలలో భాగంగా పగిడ్యాల మండల అభివృద్ధి అధికారిగా రెండు సంవత్సరాలుపనిచేసి బనగానపల్లెకు బదిలీఅయిన బివి.రమణకు గురువారం మండల అభివృద్ధి కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు,సచివాలయ సిబ్బంది దుశ్శాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. అందరు ఆత్మీయంగా చివరిసారిగా వీడ్కోలు పలికారు.ఈ నేపథ్యంలో పగిడ్యాల మండలఅభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి పి.సుమిత్రమ్మకు స్వాగతం పలికారు. పాములపాడుమండలంలో మండల విస్తరణాధికారిగా పనిచేస్తూ పదోన్నతిపై కడప జిల్లా కాజీపేట మండల అభివృది అధికారిగా పి.సుమిత్రమ్మ బదిలీపై వెళ్లారు. పగిడ్యాల మండల అభివృద్ధి అధికారిగా పనిచేస్తూ బదిలీపై బనగానపల్లెకు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో కడపజిల్లా కాజీపేట మండల అభివృద్ధి అధికారిగా పనిచేస్తూ బదిలీఅయి పగిడ్యాల మండల అభివృద్ధి అధికారిగా శ్రీమతి సుమిత్రమ్మ బాధ్యతలు చేపట్టడంతో మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులు, సచివాయల సిబ్బంది స్వాగతం పలికారు. బదిలీపై వెళ్తున్న ఎంపిడిఓ బివి.రమణ మాట్లాడుతూ ఎక్కడ పనిచేసినా సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధికోసం కృషిచేశామన్నారు. పగిడ్యాల మండలం ఎంతో తృప్తినిచ్చిందన్నారు. నూతనంగా బాధ్యతలుచేపట్టిన ఎంపిడిఓ మాట్లాడుతూఅందరి సహకారంతో సమన్వయంతో మండల అభివృద్ధి కోసం కృషిచేస్తానని మండల అభివృద్ధి అధికారిశ్రీమతి పి.సుమిత్రమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి బిఎల్ నాగేంద్రయ్య, మండల విద్యాశాఖాధికారి -1,పి.సుభాన్, మండల విద్యాశాఖాధికారి -2, మురళీమోహన్‌రెడ్డి, ఎపిఓ మద్దిలేటి, సర్పంచ్ పెరుమాల శేషన్న, మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, సచివాలయసిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, డిజిటల్ అసిస్టెంటులు, ఉపాధి సిబ్బంది, వెలుగు సిబ్బంది,మండల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముదుములగుర్తిలో పొలం పిలుస్తోంది

కోడుమూరు,అక్టోబర్ 3, ప్రభాతవార్త ః కోడుమూరు మండలం ముదుములగుర్తి గ్రామంలో గురువారం మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ ఆద్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కర్నూలు డివిజన్ ఎడిఎ ఎన్.సాలురెడ్డి,డిఆర్‌సి గిరీష్,రైతు సేవ కేంద్ర సిబ్బంది ప్రదీప్ కుమార్,రాంభూపాల్‌రెడ్డి,గ్రామ సర్పంచ్ మల్లేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ ఉన్నతాధికారులు రైతులు సాగు చేసిన కంది పంటలను పరిశీలించారు. అంతే గాక పలువురు రైతులు సాగు చేసిన పత్తి,ఉల్లి పంటలను అధికారులు సందర్శించారు. పొలాలపై సందర్శన చేసిన అధికారుల సూచనలను తెలుసుకునేందుకు వచ్చిన రైతులకు పంటలపై సమగ్ర సశ్యరక్షణ చర్యల గురించి వివరించారు. అంతే గాక పంటల దిగుబడులను సాధించేందుకు రైతులు పాటించాల్సిన ఎరువుల వాడకాలను,పురుగుల మందుల వినియోగంపై కూడా రైతులకు మెళుకువల గురించి వివరించారు.

## గాలిమరల కార్యాలయం సిబ్బందిపై దాడి

**:- 23మందిపై కేసు నమోదు**

**దేవనకొండ,అక్టోబరు 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని జిల్లేడు బుడకల గ్రామ శివారులోని గాలి మరల కార్యాలయ ఫర్నిచర్,సిబ్బందిపై ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అనుచరులు గురువారం దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది. గాలి మరల నిర్వాహకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సమాచారం తెలుసుకున్న ఆలూరు, పత్తికొండ,దేవనకొండ సిఐలు శ్రీనివాసనాయక్,జయన్న,వంశీనాథ్,ఆలూరు ఎస్ఐ నరసింహులు,పోలీస్ సిబ్బంది దేవనకొండ క్రాస్ రోడ్డులో ఉన్న ఎమ్మెల్యే సోదరుడు వెంకటేష్,22మంది అనుచరులను అదుపులోకి తీసుకుని ఆలూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించడం జరిగిందని స్థానిక సిఐ వంశీనాథ్ తెలిపారు.

## ఓటరు వెరిఫికేషన్ పగడ్బందీగా చేయాలి

**మంత్రాలయం,అక్టోబర్ 3,ప్రభాతవార్త:**



మంత్రాలయం మండలంలోని అన్నిగ్రామాల్లో బిఎల్‌ఓలు ఓటరు వెరిఫికేషన్‌ను పగడ్బందీగా చేయాలని ఎలక్షన్ డిప్యూటీ తహశిల్దార్ గురురాజారావు అన్నారు.బుధవారం స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో బిఎల్‌ఓలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర భ్ంగా ఆయన మాట్లాడుతూ నూతన ఓటర్ల నమోదులో బిఎల్‌ఓలు జాగ్రత్తలు పాటించాలన్నారు.మృతిచెందిన ఓటర్లను తప్పకుండా తొలగించాలన్నారు.డబుల్ ఎంట్రీలు ఉంటే తొలగించాలన్నారు.కావున బిఎల్‌ఓలు జాగ్రత్తగా ఓటర్ వెరిఫికేషన్ చేయాలన్నారు.లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గ్రామాభివృద్ధే తమ లక్ష్యం - సర్పంచ్ హేసనుల్లా

**హోళగుంద, అక్టోబర్3, ప్రభాతవార్త:**

గ్రామాభివృద్ధే తమ లక్ష్యమని చిన్నహ్యాట సర్పంచ్ హేసనుల్లా అన్నారు. ఈ సందర్భంగా చిన్నహ్యాట పంచాయతీ నందు పెద్దహ్యాట నుండి ఎల్లార్తి మెయిన్ రోడ్డు వరకు గత కొద్ది రోజులుగా రోడ్డు గుంతలమయంగా మారిందని గురువారం దాదాపు 50 ట్రిప్పుల గరుసును తోలించామన్నారు. అలాగే గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ బాషా, డీకే వీరేష్, రాచయ్య స్వామి, మహానంది పాల్గొన్నారు.

## పగిడ్యాల మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి సుమిత్రమ్మ



**పగిడ్యాల, అక్టోబరు 3,ప్రభాతవార్త :** మండల అభివృద్ధి అధికారుల బదిలీలలో భాగంగా పగిడ్యాల మండల అభివృద్ధి అధికారిగా శ్రీమతి పి.సుమిత్రమ్మ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న మండల అభివృద్ధి అధికారి బివి.రమణ బనగానపల్లెకు బదిలీకావడంతో ఆయన స్థానంలో కడప జిల్లా కాజీపేట మండలం నుండి బదిలీపై వచ్చిన శ్రీమతి పి.సుమిత్రమ్మపగిడ్యాల మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నిశాఖల అధికారుల సిబ్బంది సమన్వయంతో మండల అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేయవలసిన భాధ్యత తమపై ఎంతైనా వుందనీ మండల అభివృద్ధిఅధికారిగా నూతనంగా బాధ్యతలుచేపట్టిన శ్రీమతి పి.సుమిత్రమ్మ తెలిపారు.

## శ్రీబాల త్రిపుర సుందరిగా శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీదేవి దర్శనం



**నందికొట్కూరు,అక్టోబర్ 3,ప్రభాతవార్త:** దేవి శరన్నవరాత్రుల మహోత్సవంలో భాగంగా శ్రీ వాసవి కన్యకాపమేశ్వరీదేవి ప్రత్యేక అలంకారంలో భక్తులకు శ్రీబాలత్రిపురదేవి గా దర్శనమిచ్చారు. గురువారం మొదటి రోజు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరబొమ్మ నాగసత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు అల్వాల రాంమూర్తి, ఆలయ అభివృద్ధి చైర్మన్ ఆర్వేటి సుబ్రమణ్యం, ప్రధాన కార్యదర్శి దిండుకుర్తి నాగేశ్వరరావు, ఆవోపా అధ్యక్షులు కలికి శ్రీనువాసులు, వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు ఈపూరి నాగకుమారి తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణ అందరి భాధ్యత

**చాగలమర్రి,అక్టోబర్ 3,ప్రభాతవార్త:** వన్యప్రాణుల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు భాధ్యతగా ఉండాలని డి పనిపెంట సెక్షన్ అధికారి రామకృష్ణ తెలిపారు. గురువారం వన్యప్రాణుల వారోత్సవాలలో భాగంగా రుద్రవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీపతినాయుడు ఆదేశాల మేరకు మండలంలోని చెంచుగూడెం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు వన్నె ప్రాణులను వేటాడడం 192 చట్టం ప్రకారం కఠినమైన శిక్షలు వుంటాయన్నారు. వన్యప్రాణుల ప్రదేశాలను గుర్తించి వాటి జీవన వైవిధ్యాన్ని కాపాడాలని, వన్యప్రాణులు గ్రామాలలోకి వస్తే వాటికి హాని చేయవద్దని వెంటనే అటవి అధికారులకు తెలియజేయాలని ఆయన ప్రజలకు సూచించారు. పంట పొలాల చుట్టు కరెంట్ తీగలు, ఉచ్చులు, వలలు గాని పెట్టరాదని ఆయన తెలిపారు. గ్రామాలలకు సమీపంలో ఉన్న చెట్లను నరకరాదని, అలాగే అడవిలో మంటలు పెట్టరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీట్ అధికారులు మదన్‌గోపాల్, జంగం సుభాష్, నరసింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## పులి తిమ్మారెడ్డి మృతికి నివాళులర్పించిన బీసీ రాజారెడ్డి



**కొలిమిగుండ్ల, అక్టోబర్3, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని గొర్విమానుపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు మరియు ఎంపిటిసి సభ్యులు పులి ప్రకాష్‌రెడ్డి తండ్రి పులి తిమ్మారెడ్డి(75) బుధవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి గొర్విమానుపల్లె గ్రామానికి చేరుకుని పులి తిమ్మారెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## కులవివక్ష నిర్మూలనే కెవిపిఎస్ లక్ష్యం

**సూగూరు(మంత్రాలయం),అక్టోబర్ 3,ప్రభాతవార్త:**

సమాజంలోని కులవివక్ష,అంటరానితనం నిర్మూలనే లక్ష్యంగా కెవిపిఎస్ పనిచేస్తుందని సూగూరు గ్రామ ఉపసర్పంచ్ గర్జి గోపినాథ్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని సూగూరు గ్రామంలో కెవిపిఎస్ 26వ ఆవిర్భావ వేడుకలు మండల కార్యదర్శి అంజి ఆధ్వర్యంలో నిర్వహించారు.ముందుగా కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గోపినాథ్ మాట్లాడుతూ పెత్తందారుల చేతిలోని అధికారాలనుసామాజిక వర్గాలకు అందేవిధంగా కెవిపిఎస్ చేసిందన్నారు.మానవత్వం,సమసమాజ స్థాపనకు కెవిపిఎస్ పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో దేవదానం సీనియర్ నాయకులు ఆంజనేయ,దేవదాసు,దేవసహాయం,దుబ్బన్న,దినకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకడుబూరులో ఉచిత మెగా వైద్యశిబిరం

**పెద్దకడుబూరు,అక్టోబరు 3,ప్రభాతవార్త**



మండల కేంద్రమైన పెద్దకడుబూరులో ఈ నెల 5వ తేదీ శనివారం మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆద్వర్యంలో ఆదోని మధు హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేయనున్నట్లు గ్రామ సర్పంచ్ మాల రామాంజనేయులు గురువారం విలేకర్లకు తెలిపారు. ఉచిత మెగా వైద్యశిబిరం నందు గుండె వ్యాధి సంబంధిత పరీక్షలు,ఈసిజి,రక్తపోటు (బిపి),మధుమేహం (షుగర్),ఎముకల,కండరాల సమస్యలకు తదితర వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అందుకు సంబంధించిన మందులను ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉచిత వైద్యశిబిరానికి డాక్టర్ వి విశ్వనాథ్ గుండెవైద్య నిపుణులు,దేవనగౌడ్ ఆర్థోపెడిక్ ఎముకల వైద్యనిపుణులు హాజరవుతున్నారన్నారు.

# పర్యావరణాన్ని కాపాడండి - సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**హొళగుంద, అక్టోబర్3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నహ్యట గ్రామ పంచాయతీ నందు శశి మైనింగ్ సొల్యూషన్స్ వద్ద ఆం ధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కర్నూలు ప్రాంతీయ కార్యాలయం అధికారులు ప్రతిపాది క్వార్జ్ గని మైనింగ్ ఏర్పాటు కొరకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం చిన్నహ్యట గ్రామంలోని చెరువు పక్కలో ఉన్న మైదానంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, మైనింగ్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మైనింగ్ జరుగుతున్న ప్రదేశాన్ని సిబ్బందిలో పర్యవేక్షించారు. మైనింగ్ జరుగుతున్న తీరు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక చిన్నహ్యట పంచాయతీ నందు రైతులతో, ప్రజాప్రతినిధులతో, గ్రామ ప్రజలతో ప్రజాభిప్రాయ కార్యక్రమం ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.



చిన్నహ్యట గ్రామం సర్వే నంబర్ 194 నందు ప్రతిపాదిత క్వార్జ్ గని మొత్తం విస్తీర్ణం 3.7హెక్టార్లు ఉత్పత్తి సామర్థ్యం ఒక సంవత్సరానికి 75.023టన్నులు ఉత్పత్తి కొరకు ప్రతిపాదించడం జరిగిందని గ్రామ ప్రజలకు తెలియజేశారు. దీని పై ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారు ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా మాట్లాడుతూ గతంలో ఈ మైనింగ్ ద్వారా దుమ్ము, ధూళి బ్లాస్టింగ్ ద్వారా రాళ్లు తమ పొలాల్లో పడ్డాయని అప్పుడు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నమన్నారు. ప్రస్తుతం ఈ మైనింగ్ వద్ద ప్లాంటేషన్ ఏర్పాటు చేయడం వల్ల దుమ్ము, ధూళి నియంత్రణ జరిగిందన్నారు. పర్యావరణానికి ఏవిధంగా హాని కలగకుండా మైనింగ్ చుట్టు ప్రాంతాల్లో ఔషధ గుణాలు ఉన్న చెట్లను నాటాలని గ్రామ ప్రజలు కోరారు. మైనింగ్ కంపెనీ నందు పనిచేయుటకు దాదాపు 50శాతం స్థానికులకు ఉపాధి కల్పించాలని సూచించారు. మైనింగ్ కంపెనీవారు గ్రామంలో విద్య, తాగునీరు, ఉచిత వైద్యం, రోడ్డు మరమ్మతులు లాంటి గ్రామాభివృద్ధి కొరకు చిన్న చిన్న కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. దీనికి మైనింగ్ యాజమాన్యం సానుకూలంగా స్పందిస్తూ ఉచిత వైద్యం, తాగునీరు, విద్యార్థులకు స్కూల్, గ్రామాభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని వారు హామీ ఇచ్చారు. దీంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. మైనింగ్ చుట్టు ఉన్న పొలాల రైతులకు సంవత్సరానికి ఒక్కొక్కరికి రూ.10వేలు చెల్లిస్తామని యాజమాన్యం పేర్కొన్నారు. ముఖ్యంగా దుమ్ము, ధూళి పొలాల్లోకి రాకుండా మైనింగ్ చుట్టుపక్కల గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయాలని వారు పేర్కొన్నారు. రైతులకు, గ్రామస్తులకు ఎలాంటి సమస్య ఎదురైనా సబ్‌కలెక్టర్ దృష్టికి తీసుకువస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హుసేనుల్లా, తహసీల్దార్ ప్రసాదరాజు, వీఆర్వోలు ప్రహ్లాద్, నాగరాజు, వీరేష్, మండల సర్వేయర్లు శ్రీనివాసులు, ఎన్‌జీవోలు, పర్యావరణ పరిరక్షణ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**మిడుతూరు, అక్టోబర్03, ప్రభాతవార్త;** మిడుతూరుకు చెందిన సూరిబాబు అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. సూరిబాబు నందికొట్కూరు నుంచి మిడుతూరుకు వస్తుండగా, పొలాల రహదారి నుంచి ట్రాక్టర్ రోడ్డుపైకి రావడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుందని తెలిసింది. ప్రమాదానికి గురైన సూరిబాబును చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

## క్షేత్రస్థాయిలో పకడ్బందిగా ఓటరు జాబితా సర్వే

**కరూ ్నలు మున్సిపల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** ఓటరు జాబితా సవరణకు సంబంధించి క్షేత్రస్థాయిలో పకడ్బందిగా సర్వే చేపట్టాలని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు బిఎల్ఓలను అదేశించారు. గురువారం నగర పాలక నూతన కౌన్సిల్ హాల్‌లో బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఫాం 6,7,8ల పూరింపుపై అవగాహన కల్పించారు. వచ్చే ఏడాది జనవరి 1వ తేది నాటికి 18 ఏళ్లు నిండిన యువతకు కొత్త ఓటుకు ధరఖాస్తు, చనిపోయిన వారి ఓటు తొలగింపు సవరణలు వంటివి తప్పొప్పులు లేకుండా పారదర్శకంగా ప్రక్రియ చేపట్టాలని సూచించారు. రెండు వారాల్లో ప్రక్రియ ముగుస్తుందని అర్హులు, అనర్హులు మార్పులు చేర్పుల ప్రక్రియలో జాప్యం చేయవద్దని పేర్కొన్నారు. కర్నూలు తహాశీల్దార్ వెంకటలక్ష్మీ, సూపరింటెండెంట్‌లు సుబ్బన్న, మంజూర్ బాషా, వాజీద్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌లో ఆదర్శ విద్యార్థి ప్రతిభ

**కర్నూలు విద్య, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** ఈనెల 1,2 తేదిల్లో కడప జిల్లా రాజంపేటలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఆదర్శ స్కూల్ విద్యార్థి కె జాన్ వెస్లి అండర్-19 35కెజి విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారని స్కూల్ కరస్పాండెంట్ బి తిమ్మయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థికి స్కూల్ హెడ్మిస్ట్రెస్ బి రామ మాధవి అభినందించారు. ఇందులో కరాటే కోచ్ ఫయాజ్ మరియు వ్యయామ ఉపాధ్యాయుడు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కోరం లేక వాయిదా పడ్డ మండల మీట్

**క్రిష్ణగిరి, అక్టోబర్3, ప్రభాతవార్త :** మండలకేంద్రంలో గురువారం జరుగవలిసిన మండల సర్వసభ్యసమావేశం యం.పి.టి.సి లు, సర్పంచులు హాజరుకాకపోవడంతో సమావేశం వాయిదా పడినట్లు యం.పి.డి.ఓ విశ్వ మెహన్ తెలిపారు. సమావేశంనకు 7మంది యం.పి.టిసిలు హాజరు కావలిసి ఉన్నది. ఇద్దరు సభ్యులు మాత్రమే సమావేశంనకు హాజరు అయినారు. ఇద్దరు సర్పంచులు పాల్గొన్నారు. దీం తో సభ్యులు హాజరు కాకపోవడంతో శుక్రవారంనకు వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

-ఏఓ పవన్ కుమార్

**వెలుగోడు, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** వెలుగోడు మండల స్థానిక రైతు సేవా కేంద్రం నందు మండలస్థాయిలో రైతు సేవా కేంద్రం సిబ్బందికి సమాచార హక్కు చట్టంపై ఏఓ పవన్ కుమార్ అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ సమాచారహక్కు చట్టం 2005 లోబడి ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈచట్టంలో పేర్కొనబడిన ప్రతి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక పౌర సమాచార అదికారి ఈచట్టం పేర్కొన్న విధులను నిర్వహిస్తు ఉంటారని ఈ చట్టంలో పేర్కొనబడిన ప్రకారం రికార్డులు, దస్తావేజులు, మెమోలు, ఈ మెయిల్ , అభిప్రాయాలు, సలహాలు, పత్రికా ప్రకటనలు, సర్క్యులర్లు, ఉత్తర్వులు, రిజిష్టర్‌లు, కాం ట్రాక్టులు నివేదిక నమూనాలు కోడికరించబడిన సమాచార గ్రంథం లిఖీతపూర్వకంగా లేదా ఎలక్ట్రానిక్ పద్దతిలో నిక్షిప్తం చేయబడి ప్రతి అంశం సమాచార అధికారి సెక్షన్-8లో ఇచ్చిన నిబంధనలకు లోబడి సమాచారం కాపీలను ఆర్జీదారునికి అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రజల కొరకు ఏర్పాటుచేయబడిన వ్యవస్థను జవాబుదారితనంతో అవినీతి రహితంగా పనిచేయాలంటే ప్రజలు తమ బాధ్యతను సక్రమంగా పోషించాలని ఏఓ పవన్ కుమార్ కోరారు. అనంతరం స్థానిక మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సమాచార హక్కు చట్టం బోర్డును సిబ్బంది పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఏఓతో పాటు రైతు సేవా కేంద్రం సిబ్బంది రామకృష్ణ, నాగలింగం, నాగమణి పలువురు పాల్గొన్నారు.

## 7 వ తేదీ నుండి బస్ పాసులు ఆర్టీసి డి.యం.

**నందికొట్కూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికులకు మరియు విద్యార్థులకు ఈ నెల 7 వ తేదీ నుండి బస్ పాసులు కౌంటర్లలో ఇవ్వడం జరుగుతుందని డిపో మేనేజర్ ఓ ప్రకటనలో తెలిపారు. వెబ్ సైట్ ఢభ్యూఢభ్యూఢభ్యూ.ఎపిఎస్ఆర్‌టిసి పాస్.ఇన్ ఈ నెల 5వ తేదీ మరియు 6వ తేదీలలలో సాఫ్ట్ వేర్ ఆధునీకరణ చేయు కారణం వలన నిలిపి వేయబడుతుందని ఆయన తెలిపారు. కావున ప్రయాణికులు, విద్యార్థులు సహృదయంతో అర్థం చేసుకొని ఆర్టీసికి సహాకరించాలని ఆయన తెలిపారు.

## ధ్వంసమైన ఫుట్‌పాత్‌లకు మరమ్మత్తులు చేపట్టండి

**కర్నూలు మున్సిపల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** నగరంలో రహదారులు, వంతెనల గుండా ధ్వసంమైన ఫుట్‌పాత్‌లకు అవసరమైన మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అధికారులను అదేశించారు. గురువారం రాజ్‌విహార్, వడ్డెగిరి, ఆర్ఎస్ రోడ్డు, ఆనంద్ థియోటర్, కిసాన్ షూట్, బాపూజీ నగర్ తదితర ప్రాంతాల్లో కమిషనర్ విస్తృతంగా పర్యటించారు. అయాప్రాంతాల్లో పారిశుద్య పనులు పలుచోట్ల ధ్వంసమైన ఫుట్‌పాత్‌లను పరిశీలించారు. చిన్న, పెద్ద కాలువలు తేడా లేకుండా అన్నికాల్వల్లో పూడీకతీత పనులు చేపట్టాలన్నారు. ఆరోగ్యధికారి డా.విశ్వేశ్వర్‌రెడ్డి, డిఈఈ నరేష్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ముర్తుజా వలి తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివిపై సమగ్ర విచారణ జరిపించాలి - బిజెపి

**వెలుగోడు, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** వెలుగోడు మండలంలోని కెజిబివి పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ బ్రహ్మం నాయక్‌కు బిజెపి నాయకులు వినతి ఇచ్చారు. సెప్టెంబర్ 30న స్కూల్‌లో 16 బియ్యం బస్తాలు స్కూల్ నుండి బియ్యం బస్తాలు ఆటోలో తరలించడం జరిగింది. వీటిపై కలెక్టరుకు కూడ ఫిర్యాదు చేస్తామని బిజెపి మండల అధ్యక్షులు పోతుల రాజా, శేఖర్‌రెడ్డి అన్నారు. వీటిపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకొని విధుల నుంచి సస్పెండ్ చేయాలని బిజెపి వెలుగోడు మండల అధ్యక్షుడు పోతుల రాజా, శేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మీరు విచారణ చేయని పక్షంలో మేం జిల్లా కలెక్టరుకు మరియు ఫుడ్ కమిషన్ చైర్మన్‌కి ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి వడ్ల ప్రతాప్ ఆచారి, బిజెవైం జిల్లా ప్రధాన కార్యదర్శి నూలు నాగేశ్వర్‌రావు, పురుశోత్తమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవత శైలపుత్రి అమ్మవారిగా ప్రత్యేక పూజలు

**నందవరం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని గురజాల శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో, టి చామల గూడూర్ గ్రామ పెద్దమ్మవారి ఆలయంలో మొదటి రోజు పురష్కరించుకొని శైలిపుత్రి దేవిగా ఆలంకరిస్తు భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా గ్రామంలో తెల్లవారు జాము నుండి ఇల్లు అఖీల శుభ్రపరుచు స్నానాలు అచరించి అమ్మవారికి గ్రామంలో భజంత్రిలతో కన్యలు, కలశాలతో భక్తిశ్రద్దలతో నియమ నిష్టలతో అమ్మవారిని దర్శించుకుంటారు. అమ్మవారు త్రిశూల ధారిణి అయిన హిమవంతుని కుమార్తెగా శైలపుత్రిగా నంది వాహనంపై భక్తులకు దర్శనమిస్తుంది. శైలపుత్రి దేవికి పాడ్యమి రోజు విశేషంగా సమర్పించే నైవేద్యం పులగం తొలిరోజు భక్తిశ్రద్దలతో అమ్మను పూజించి పులగం నివేదించిన వారికి ఆ తల్లి భక్తులకు సకలశక్తి సామార్థ్యాలను, యశస్సునూ అందిస్తుందని ప్రజల యొక్క కోరిక. ఈకార్యక్రమంలో గురజాల హంపి స్వామి సోమల గూడూర్ శ్రీధర్ స్వామి, బొగ్గురు తిరుమల రెడ్డి, హనుమంతు, ఉరుకుంద తదితర భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెలుగోడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**వెలుగోడు, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**

బుధవారం వెలుగోడు గ్రామంలో పొలం బస్తి కార్యక్రమం ఏఓ పవన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏఓ పవన్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ పథకాల గురించి తెలిపారు. అలాగే మండలానికి కావాల్సిన థింగ్స్ బట్టలు తైవాన్స్ స్ప్రేర్లు, అలాగే గ్రామాల వారిగా వ్యవసాయ యాంత్రీకరణ కింద టార్పాలెం, బట్టలు, తైవాన్ స్ప్రేయర్లు, రోటవేటర్లు ఇతర వ్యవసాయ పనిముట్లు కావాలన్నా ఉన్నతాధికారులకు తెలిపామన్నారు. ఫిషరిష్ అసిస్టెంట్ మాట్లాడుతూ రూ.500 రుసుం చెలి ంచి లైసెన్సు పొందగలరని తద్వారా భీమా సదుపాయం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులతో పాటు సెరికల్చర్ టెక్నికల్ ఆఫీసర్ రాజశేఖర్, మత్స్యశాఖ అసిస్టెంట్ ఉదయ్ స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బంది రామకృష్ణ, వెంకట శివ, నాగమణిలు పాల్గొన్నారు.

## జిల్లా పనిచేస్తున్న ల్యాబ్ టెక్నిషియన్లకు సమీక్ష సమావేశం

**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా వైద్య కళాశాల ఓల్డ్ లెక్చరర్ గ్యాలరీ నందు జిల్లాలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నిషియన్‌లకు సమీక్ష సమావేశం నిర్వహించడమైంది. ఈసందర్భంగా డిప్యూటి డైరెక్టరు రామనాధ్ రావు మాట్లాడుతూ ల్యాబ్ టెక్నిషియన్ల పాజిటివ్ కేసులకు వైద్యాధికారితో సంప్రదించి వీలైనంత త్వరగా చికిత్సలు అందునట్లు చూడాలని తెలిపారు. అనంతరం నెలవారి రిపోర్ట్స్ మరియు రికార్డ్స్ పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.ఎల్ భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలోని పనిచేస్తున్న ల్యాబ్ టెక్నిషియన్‌లు మలేరియా, డెంగ్యూ, క్షయ, మరియు ఇతర వ్యాధి నిర్ధారణ పరీక్షలు క్వాలిటివ్‌గా నిర్వహించాలని ఆ రికార్డులు మరియు రిపోర్ట్‌స సక్రమంగా నిర్వహించి అదే రోజు సంబంధిత పోర్టల్ నందు అప్లోడ్ చేయాలని అదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి నూకరాజు డిస్ట్రిక్ న్యూక్లియెస్ మెడికల్ ఆఫీసర్ డా.మల్లిఖార్జునరెడ్డి ఏ ఎమ్ చంద్రశేఖర్, ల్యాబ్ టెక్నిషియన్లు తదితరులు పాల్గొన్నారు.

## సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు

**కొత్తపల్లి. అక్టోబర్ 3, ప్రభాతవార్త:** సస్యరక్షణ పద్దతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని జిల్లా జల వనరుల అధికారి కె హేమలత, మండల వ్యవసాయ అధికారి కె మహేష్ రైతులకు సూచించారు. వారు గురువారం మండలంలోని ఎదురుపాడు, గోకవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పంటలో సమగ్ర సస్యరక్షణ పద్దతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. వ్యవసాయంలో రసాయనాల తగ్గించి వినియోగాన్ని తగ్గించి ప్రత్యామ్నాయంగా సేంద్రియ ఎరువులు, పరుగుమందుల వినియోగాన్ని పెంచి ఆరోగ్య పంటలు పండించాలన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడమే కార్యక్రమ ఉద్దేశం అన్నారు. ఈకార్యక్రమంలో పట్టుపరిశ్రమ అధికారి మూర్తి, రైతు సేవా కేంద్ర సిబ్బంది మహమ్మద్ షఫి, ఎస్ ఇమ్రాన్, టిడిపి మాజీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, అయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బాలత్రిపుర సుందరిదేవిగా అమ్మవారం దర్శనం

**కొత్తపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** నల్లమల అడవుల్లో వెలసిన కొలనుభారతి క్షేత్రంలో నవరాత్రుల్లో భాగంగా మొదటి రోజు గురువారం అమ్మవారు బాలత్రిపుర సుందరిదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ముందుగా అమ్మవారికి ఆలయ అర్చకులు చారఘోషిణి నది జలాలతో జలాభిషేకం కుంకుమార్చన, పుష్పార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం సప్తశివాలయం దర్శించుకున్నారు.

## మైపర్‌లో మూడు రోజుల వర్క్‌షాపు

**కర్నూలు విద్య, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాలలో ఘనంగా డిప్లమో ఫార్మసీ విద్యార్థులకు వర్కుషాపు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో విద్యార్థులకు హాండ్స్ అండ్ శిక్షణ నిర్వహించడం జరిగింది. మొదటి రోజు ప్రారంభ కార్యక్రమంలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎంవిఎస్ఎస్ఎన్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.ఆదిమూలపు సతీష్ పాల్గొని ప్రసంగించారు. మొదటి రోజు ఫార్మసిటిక్స్‌లో హ్యాండ్సమ్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. టాబ్లెట్ ప్రిపరేషన్ గ్రాండ్యులేషన్ మొదలగువాటిని చేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జయ రవికుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్ ఆకాడమిక్ డీన్ ఎం రాజు కుమార్, రఘువీర్, పాలిటెక్నిక్ ఫార్మసీ ఫ్యాక్టలీ సుధీర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన ఎర్రగూడురు ఎంపిటిసి

**పాములపాడు, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రగూడురుకు చెందిన ఎంపిటిసి దుర్గాబాయి నంద్యాల పార్లమెంటు టిడిపి ఇంచార్జీ మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. గ్రామ నాయకులు మంజుల నాగార్జున, పాములపాడు టిడిపి మహిళా నాయకురాలు భూమా రాములమ్మల అధ్వరయంలో ఎంపిటిసి దుర్గాబాయి మాండ్ర సమక్షంలో టిడిపిలో చేరారు. ఈసందర బ్ంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగుతుందన్నారు.



## ఫుట్‌బాల్ క్రీడాకారులకు ఆత్మీయ వీడ్కోలు

**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** స్థానిక రిడ్జ్ పాఠశాలలో గత నాలుగు రోజులుగా జరుపబడిన ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సీబీఎస్సీ క్లస్టర్ సవెన్ ఫుట్‌బాల్ క్రీడలు నిన్నటితో ముగిశాయి. నేడు ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు న్యాయ నిర్ణేతలుగా వ్యవహారించిన వారికి జట్టు మేనేజర్లు, మరియు కోచ్‌లకు, విజయం సాధించిన జట్టు సభ్యులకు రిడ్జ్ పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక వీడ్కోలు ఇచ్చారు. ఈసందర్భంగా రిడ్జ్ పాఠశాల సిఈఓ గోపినాథ్ మాట్లాడుతూ ఇంత గొప్ప కార్యక్రమానికి ఎక్కడ ఏ చిన్న అంతరాయం లేకుండా విజయవంతం చేయడంలో ప్రముఖ పాత్ర న్యాయ నిర్ణేతలది మరియు వివిధ పాఠశాలల నుండి వచ్చిన కోచ్‌లకు, మరియు మేనేజర్‌లు ప్రధానకారణమని తెలుపుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడానికి మీ వంటి వారి సహాకారం ఎంతైనా కావాలన్నారు. ఈపోటీల్లో పాల్గొన్న 90 పాఠశాలల 175 జట్లు మొత్తం 3 వేల మంది విద్యార్థులకు పేరు పేరున గోపినాథ్ ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల సమన్వయకర్త సౌమ్య గోపినాథ్, డీన్ రాజేంద్రన్, ప్రిన్సిపాల్ రాజ్ కమల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## స్వచ్ఛ తహిసేవ పురస్కార గ్రహీత పగిడ్యాల ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ సుజన

**పగిడ్యాల అక్టోబరు 3, ప్రభాతవార్త**

నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ఏపి మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ సుజన స్వచ్ఛత హిసేవా పురస్కారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా నంద్యాలలో మంత్రి ఎన్ఎండి పరూఖ్, జిల్లా కలెక్టర్ రాజకుమారి చేతులమీదుగా మెమోంటోతోపాటు సేవా పురస్కారం అందుకున్నారు. ఈ సంమాచారం తెలియడంతో పలువురు ప్రిన్సిపాల్ సుజనను గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుజన మాట్లాడుతూ స్వచ్ఛతహిసేవ పురస్కారం కోసం ఎంపిక చేయడంతో రాష్ట్రమంత్రి ఎన్ఎండి పరూఖ్, జిల్లా కలెక్టర్ రాజకుమారి చేతులమీదుగా సేవాపురస్కారంతోపాటు మెమో ంటోను అందజేసి ఘనంగా సన్మానం చేయడం అభినందనీయమన్నారు. సేవ పురస్కారంరావడంతో ఇంకా తమపై బాధ్యతపెరిగిందనీ, జిల్లా విద్యాశాఖాధికారి సుధాకరెడ్డి, మండల స్థాయి అధికారులకు ఉపాధ్యాయ బృందానికి అందరికీ ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్‌సుజన కృతజ్ఞతలు తెలిపారు.

## దుర్వేసిలో రోడ్డు పనులను ప్రారంభించిన భోదనం విజయభాస్కర్

**గడివేముల, అక్టోబర్03, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని దుర్వేసి గ్రామంలో గురువారంనాడు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి, టీడీపీ గడివేముల మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి ఆదేశాల మేరకు దుర్వేసి గ్రామ టీడీపీ నాయకుడు భోదనం విజయభాస్కర్‌యాదవ్ ఆధ్వర్యంలో రోడ్డు పనులు ప్రారంభించారు. దుర్వేసి గ్రామంలోని కరెంట్ ఆఫీసు దగ్గరి నుంచి మెయిన్ రోడ్డుకు గ్రావెల్ రోడ్డు వేయడానికి మంజూరు కావడంతో గురువారంనాడు రోడ్డు పనులకు భూమిపూజ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. రోడ్డు వేస్తుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు బండపల్లి శ్రీనివాసులు, ఉప్పరి రామకృష్ణ, ఉప్పరి మునిస్వామి, బండపల్లి ప్రసాద్, ఆవుల ప్రతాప్‌యాదవ్, తెలుగు సుబ్బరాయుడు, తలారి శ్రీనివాసులు, తెలుగుముని చంద్రుడు, దుర్వేసి గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## 7న భోగేశ్వరంలో బహిరంగ వేలం పాటలు

**గడివేముల, అక్టోబర్03, ప్రభాతవార్త;**

గడివేముల మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలో వెలిసిన శ్రీదుర్గా భోగేశ్వర క్షేత్రంలో దుకాణాల నిర్వహణకు సంబంధించి ఈనెల 7వ తేదీన వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఈఓ రామానుజన్ గురువారం ప్రకటన ద్వారా తెలిపారు. కార్తీకమాసం సందర్భంగా నవంబర్ 11వ తేదీ నుంచి యేడాదిపాటు టెంకాయలు, టీ, మిఠాయిల విక్రయించేందుకు ఆసక్తి ఉన్న వ్యక్తులు వేలం పాటలో పాల్గొనాలని ఈవో సూచించారు. దేవదాయశశఖ ధర్మదాయ శశఖ చట్టం లోబడి వేలంపాటలు ఉంటాయన్నారు.

## దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**ఆదోని, అక్టోబరు 3, ప్రభాతవార్త**



దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దసరా సెలవు రోజుల్లో కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు తరగతులను నిర్వహిస్తే అడ్డుకుంటామని అందుకు పూర్తిభాద్యత విద్యా శాఖ అధికారులు వహించాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 3 నుంచి 13వ తేదీ వరకు ప్రభుత్వం దసరా సెలవులను ప్రకటించిందన్నారు. అయితే కొన్ని కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ ఆదేశాలను లెక్కచేయకుండ ప్రత్యేక తరగతుల పేరుతో పాఠశాలలను నిర్వహిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి అలంటి విద్యాసంస్థలకు నోటీసులు ఇచ్చి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మధు, శశిధర్, ప్రతాప్, యశ్వంత్, మధు, సూరి తదితరులు పాల్గొన్నారు.

## వీరనాగమ్మ దేవాలయంలో నవరాత్రులు ప్రారంభం

**దేవనకొండ, అక్టోబరు 3, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన దేవనకొండలో వీరనాగమ్మ దేవాలయంలో తులసీరామ్ కుటుంబ సభ్యుల ఆద్వర్యంలో విజయదశమి నవరాత్రుల పూజలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 11వ తేదీ వరకు అందులో భాగంగా తొమ్మిది రోజులు వివిధ అలంకరణ రూపాలలో అమ్మవారు దర్శనమిస్తారని గ్రామప్రజలు అందరు పాల్గొనాలన్నారు. ప్రతిరోజు తీర్థప్రసాదాలు, సాయంకాలం కుంకుమార్చన, తీర్థప్రసాదాలు తదితర కార్యక్రమాలు జరుగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## నియోజకవర్గంలోని కార్యకర్తలకు అండగా ఉంటాం

:-టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి

**మంత్రాలయం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:**



మంత్రాలయం నియోజకవర్గంలోని టిడిపి కార్యకర్తలకు అన్ని విధాలుగా అ ండగా ఉంటామని టిడిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మంత్రా యలంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్‌తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడి పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు తప్పకుండా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించే బాధ్యత తీసుకుంటామన్నారు. రాబోయే రోజుల్లో కౌతాళం, కోసిగి, పెద్దకడబూరు, మంత్రాలయం మండలాల్లోని అన్ని గ్రామాల్లో పర్యటించి పార్టీకోసం పనిచేసిన కార్యకర్తలను గుర్తిస్తామన్నారు. మంత్రాలయం నియోజక వర్గ ఇంఛార్జ్ బాధ్యతలను పార్టీ అధిష్టానం ఎవరికి అప్పగించలేదన్నారు. కాబట్టి టిడిపి కార్యకర్తలు, నాయకులు ఎవరూ అధైర్యపడాలి స్న అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జ్ ఎల్లారెడ్డి, బిసిసెల్ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, మీడియా కో-ఆర్డినేటర్ విజయరామిరెడ్డి, రచ్చుమర్రి గోవిందుగౌడ్, వట్టెప్పనరసింహులు, రామకృష్ణ, చిన్న భీమన్న, హనుమంతు, నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

## దేవనకొండలో డెంగ్యూ కేసు నమోదు

**దేవనకొండ, అక్టోబరు 3, ప్రభాతవార్త**

దేవనకొండ సచివాలయ పరిధిలో నాలుగు సంవత్సరాల బాలుడికి డెంగ్యూ కేసు నమోదు అయినట్లు సమాచారం రావడంతో వైద్య సిబ్బంది బాలుని ఇంటిని సందర్శించి చుట్టుపక్కల మరియు బాలుడు ఇంటిలోపల మరియు పరిసరాలలో దోమల నియంత్రణకు ఆబెట్ మరియు పై రిత్రియం ద్రావణంతో పిచికారి చేయించినట్లు డాక్టర్ కళ్యాణ్ తెలియజేశారు. ఇందులో సబ్ యూనిట్ ఆఫీసర్ సాయిబాబా, సిహెచ్ఓ భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్లు రంగస్వామి, శ్రీధర్, జయలక్ష్మి, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పి, ఆశాలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పిఆర్‌సి కమిటీని వెంటనే నియమించాలి

**పత్తికొండ, అక్టోబరు 3, ప్రభాతవార్త**

ప్రభుత్వం పిఆర్‌సి కమిటీని వెంటనే నియమించాలని ఎస్‌టియు నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పత్తికొండ ఎస్‌టియు కార్యాలయంలో మండల అధ్యక్షుడు బలరాం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పని సర్దుబాటులోని గ్రీవెన్స్‌ను వెంటనే పరిష్కరించాలని, ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. మున్సిపల్ టీచర్లను విద్యాశాఖలో విలీనం చేశారే గానీ ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదన్నారు. సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పున:రుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ప్రసాద్, సూరన్న పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఫ్లోర్‌బాల్ పోటీలలో ద్వితీయస్థానంలో నిలిచిన లక్ష్మాపురం గురుకులం విద్యార్థినీలు

**పగిడ్యాల, అక్టోబరు 3, ప్రభాతవార్త**

నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్దఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినీలు చెన్నైం రాష్ట్రంలోని చెంగల్పట్టులో సెప్టెంబరు 26వతేదీ నుండి 29వతేదీ వరకు నిర్వహించిన జాతీయస్థాయి ఫ్లోర్‌బాల్ పోటీలలో ద్వితీయస్థానంలో నిలిచినట్లు వ్యాయామ ఉపాధ్యాయురాలు లావణ్య గురువారం తెలిపారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఫ్లోర్‌బాల్ పోటీలలో ప్రతిభను కనబరిచిన అఖల, అక్షయలు ద్వితీయస్థానంలో నిలిచారన్నారు. ఇద్దరిలో ఒక్కరు మాత్రం అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే ఫ్లోర్‌బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందనీ వ్యాయామ ఉపాధ్యాయురాలు లావణ్య తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఫ్లోర్‌బాల్ పోటీలలోద్వితీయ స్థానంలో నిలిచిన అఖల, అక్షయలను పాఠశాల అద్యాపక బృందం అభినందించారు.

## సమయానుకూలంగా రైళ్ళను నడపాలి

**మంత్రాలయం, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుంగభద్ర(మంత్రాలయం రోడ్) రైల్వేస్టేషన్ ద్వారా ప్రయాణికుల సమయానుకూలంగా రైళ్ళనునడపాలని సిపిఐ నియోజకవర్గ కార ్యదర్శి భాస్కర్ యాదవ్ అన్నారు. బుధవారం తుంగభద్ర రైల్వే స్టేషన్‌ను సిపిఐ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కొన్నిరైళ్ళను రైల్వే అధికారులు రద్దుచేశారన్నారు. ప్యాసింజర్ రైళ్ళతో పాటు మరికొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్ళను సైతం రద్దు చేశారన్నారు. కోవిడ్-19 సమయంలో కూడా రైళ్ళను నిలిపివేశారన్నారు. తద్వారా విధ్యార్థులు, ప్రయాణికులు ముఖ్యంగా శ్రీ రాఘవేంద్రస్వామి భకు ్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. కావున రైల్వే అధికారులు త్వరలోనే నిలుపుదల చేసిన రైళ్ళను పునరుద్దరించాని కోరారు. అనంతరం రైల్వే ఏడి షేక్ సిరాన్ అహ్మద్, మేనేజర్ వాసునిక్కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు లక్ష్మణ్ణ నాయక్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## తుగ్గలిలో ప్రారంభమైన దేవీ శరణ నవరాత్రోత్సవాలు

**తుగ్గలి, అక్టోబరు 3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలో దసరా శ్రీ దేవీ శరణ నవరాత్రోత్సవాలు గురువారం అత్యంత భక్తిశ్రద్దలతో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తుగ్గలిలో సీతారాముల దేవాలయం నందు దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ప్రతిష్టించి తొలిరోజు అమ్మవారు త్రిపుర బాల సుందరీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి పూజలు చేసి వీక్షించి తరించారు. దసరా ఉత్సవాల్లో మొదటిరోజు అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హోటల్ రామాంజి, వడ్డే బ్రహ్మయ్య, బొగ్గుల టైలర్ మోహన్, కోట్ల సూరి, మాభాష, సమీర్, నబీరసూల్, శ్రీకాంత్‌తో పాటు మరింతమంది కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు 3ఏళ్లకొకసారి చేయించుకోవాలి

**నంద్యాల టెక్కె, 03 అక్టోబర్, ప్రభాతవార్త:** భూసార పరీక్షలను రైతులు మూడేళ్లకొకసారి చేయించుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గురువారం నంద్యాల మండలంలోని అయ్యలూరు, పెద్దకొట్టాల గ్రామాల్లో నిర్వహించారు. నంద్యాల మండల వ్యవసాయ అధికారి ఇ.ప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు డి.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి రైతు వరి సాగులో సమగ్ర పోషకాల యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. పొటాష్ ఎరువుల వాడకంతో వ్యాధి నిరోధక శక్తి పెరగడం వల్ల తెగుళ్ళు, పురుగుల ఉధృతిని అరికట్టవచ్చన్నారు. ఏఓ ప్రసాదరావు మాట్లాడుతూ వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించడం జరిగిందని మొక్కజొన్న పంటలో ఎండు తెగులు ఉధృతిని గమనించడం జరిగిందన్నారు. నివారణకు 100కేజీల పశువుల ఎరువుకి 2కేజీల ట్రైకోడెర్మ విరిడి మందును కలిపి బెల్లం నీళ్లు చిలకరిస్తూ వారం రోజుల పాటు మగ్గబెట్టి పొలంలో మొక్కల కాండం వద్ద చల్లుకోవడం ద్వారా ఎండు తెగులును తగ్గించుకోవచ్చని తెలిపారు. అనంతరం రైతులకు భూసార పరీక్ష కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ముక్తార్‌బాషా, వీఏఏలు షర్మిల, అనిల్‌కుమార్‌రెడ్డి, అయ్యలూరు, పెద్దకొట్టాల గ్రామాల సర్పంచులు ఓబులేసు, వెంకటరమణ, ఎంపీటీసీ రషీద్, రైతులు పాల్గొన్నారు.

## రాంపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**తుగ్గలి, అక్టోబరు 3, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమం రైతు రామిరెడ్డి పొలంలో నిర్వహించారు. రైతాంగానికి ఉపయోగపడే విధంగా పనిచేయాలని, రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు ఎలా వాడాలి అనేక విషయాలు రైతులకు తెలియజేసి అధిక దిగుబడి వచ్చేవిధంగా అగ్రికల్చర్ అధికారులు పనిచేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆర్ తిరుపాల్‌నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు ఏఈఓ చైతన్య, ఎంపిఈఓ అజారుద్దీన్, ఏహెచ్ఎ రవితేజ, ప్రకృతి వ్యవసాయ స్టాఫ్ లింగప్ప, గ్రామ రైతులు బొల్లా చంద్రశేఖర్‌రెడ్డి, నాగిరెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, రంగనాయకులు, దూదేకొండ చిన్న హనుమంతు, మొట్టి హనుమంతు, గౌలి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్ అన్నా.. మా ప్రాణాలతో చెలగాటమా..!

- ఒక కూలీని తీసుకువస్తే రూ.100 నుండి రూ.150ల వరకు వసూళ్లు చేస్తున్న డ్రైవర్లు
- పరిమితికి మించి వాహనాల్లో తరలిస్తున్న పట్టించుకోని అధికారులు
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఆర్టీవో అధికారులు

**ఆలూరు రూరల్, అక్టోబర్3, ప్రభాతవార్త:** ఆలూరు నియోజకవర్గంలో ముందస్తుగా వేసిన పత్తి, మిరప తెంచేందుకు కూలీలు దొరకకపోవడంతో పక్కనే ఉన్నటువంటి కర్ణాటక రాష్ట్రం నుంచి పరిమితికి మించి కూలీలను గూడ్స్ వాహనాల్లో తరిలిస్తూ ఆలూరు పోలీస్‌స్టేషన్ మీదుగా వెలుతున్న కూడా పోలీసులు అటు వైపు కన్నెత్తి కూడా చూడడంలేదు. ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ప్రజలు విమర్శిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రం నుంచి గూడ్స్ వాహనాల్లో కర్ణాటక నుంచి ఆ ంధ్రలోకి ప్రవేశించాలంటే ఏపీకి ట్యాక్స్ చెల్లించి ప్రవేశించాల్సి ఉంటుంది. అదికాక రూల్స్ ప్రకారం గూడ్ ్స వాహనంలో ప్యాసింజర్లను తరలించకూడదని నిబంధనలు ఉన్నా కూడా అవన్నీ ఏమి పట్టకుండా ఆటో డ్రైవర్లు తమ స్వార్థం కోసం ఒక్కొక్క ఆటోలు 30 మంది నుంచి 60 మంది దాకా తరలిస్తున్నారు. గతంలో ఇలానే తరలిస్తున్న ఓ వాహనం హత్తిబెళగల్ బస్టాండ్ వద్ద టైర్ బ్లాస్ట్ అయి హులేబీడు గ్రామానికి చెందిన ఐదు మంది చనిపోయారు. అప్పుడు మాత్రం అధికారులు హడావుడి చేసి తూతూ మంత్రంగా వాహనాలను తనిఖీ చేసి కేసు నమోదు చేసి వెళ్లిపోయారు. కాని చనిపోయిన కుటుంబాలకు ఎలాంటి ఇటు వాహనాల యజమానుల ద్వారాకాని, అటు ఇన్సురెన్స్ కంపెనీ నుండి కాని ఎలాంటి నష్టపరిహారం అందకపోవడంతో వారి కుటుంబాలు రోడ్డు మీద పడాల్సి వచ్చింది. ఇంత



జరుగుతున్న సంబంధిత అధికారులు నిద్రమత్తులో ఉన్నారా లేక ఇంకేమైనా కారణాలు ఉన్నాయా అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## జిల్లాకలెక్టర్ సార్.. మా సమస్యను పరిష్కరించండి

**వెల్దుర్తి, అక్టోబర్3, ప్రభాతవార్త** కర్నూలు జిల్లాకలెక్టర్ సార్ మా సమస్యను పరిష్కరించాలని వెల్దుర్తి పట్టణ ప్రజలు, వాహనదారులు, ప్రయాణీకులు, భక్తులు కోరుతున్నారు. వెల్దుర్తి పట్టణ సమీపంలోని ప్రభుత్వ కార్యాలయాలైన తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాలకు చేరువలో రైల్వే లైన్ కింద ఏర్పాటు చేసిన అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కర్నూలు వైపున ఉంది. అయితే చిన్నపాటి వర్షం కురిసిందంటే చాలు ఆబ్రిడ్జి కింద నిల్వఉన్న నీరు నీటికుంటలా మారిపోతుంది. దీంతో అటుగా వెళ్తున్న వాహనదారులు, ప్రయాణీకులు, బాటసారులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు చాలా మంది ఇప్పటి వరకు ఆ నీటికుంటలో వెళ్లలేక కింద పడి గాయాలపాలయ్యారు. అదేదారిలో శ్రీలక్ష్మీ వెంకటేశ్వరఅయ్యప్ప సద్గురుసాయినాథ, ఆంజనేయస్వామి, తిక్కన రసింహతాతస్వామి ఆలయాలు ఉన్నాయి. అటుగా వెళ్తున్నభక్తులు తప్పనిసరిగా ఆ మురికినీటి కుంట మార్గంలోనే వెళ్లక తప్పని పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అటు ప్రక్కనే ఎస్సీ బాలురవసతిగృహం ఉంది. అక్కడ నీరు నిల్వ ఉండడంతో దోమలు ప్రబలి పరిసర ప్రాంతాలవారు జ్వరాల బారిన పడ్డారు. మండల అధికారులంతా ఆ బ్రిడ్జి కిందనే నిత్యం వెళ్తున్నను



పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ద్విచక్రవాహనాలు సైతం నీటిలో మునిగి పాడవుతున్నాయని వాపోతున్నారు. బురద చాలా దూరం వరకు పేరుకుపోయి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

- విధులకు రాని సిబ్బందిపై ఆగ్రహం



**నందికొట్కూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే అటెండెన్స్ రిజిష్టర్‌ను, ఓపిలను, రికార్డులను తనిఖీ చేశారు. ఉన్న ఇద్దరు డాక్టర్లు విధులకు హాజరు కాకపోవడంపై ఆయన మండిపడ్డారు. ఇక్కడ ఉన్న ఇద్దరు డాక్టర్లు ఎప్పుడు వస్తారో ఎవరికి తెలియదని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్తానిక నాయకులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఇష్టంలేని వాఇరు ఇక్కడి నుండి వెళ్లిపోవాలని పని చేసేవారు వస్తారని, ప్రజలను ఇబ్బంది పెట్టడం మంచి పద్ధతి కాదని దీనిపై జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేస్తానని వారు ఇక్కడ ఉండవలసిన పనిలేదని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి 14 మంది సిబ్బంది ఉన్న ఇంత అపరిశుభ్రంగా పెట్టారని అసంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం హోమియోపతి వైద్యశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్తానిక నాయకులు పాల్గొన్నారు.

## కొత్తహంగులతో కళ కళలాడుతున్న నంద్యాల సబ్ రిజిస్ట్రారు కార్యాలయం

**నంద్యాల, అక్టోబరు 3, ప్రభాతవార్తప్రతినిధి** రిజిస్ట్రారు కార్యాలయాల్లో దర్బారును తొలగించి ప్రతి ప్రభుత్వ కార్యాలయం లాగనే మార్పులు చేయాలని ప్రభుత్వ ఆదేశించడముతో నంద్యాలకు బదలీపై వచ్చిన సబ్ రిజిస్ట్రారు కార్యాలయం రూపురేకలనే మార్చి వేశారు. రాష్ట్ర ప్రభుత్వంఅన్ని ప్రాంతాల్లో సబ్ రిజిస్టర్ కార్యాలయాలు అబివృద్దిలో బాగంగా నంద్యాల సబ్ రిజిస్టరు కార్యాలయంను కూడా మార్పు చేశారు. ఎన్నో ఏళ్లగా సబ్ రిజిస్ట్రారు కార్యాలయలం అబివృద్దికి నోచుకోలేదుజ రాష్ట్ర అదాయ వనరుల్లో మొదటి స్థానములో నిలిచే కార్యాలయాలు ఎన్నో సంవత్సరాల నుండి ఎదుగు బొదుగు లేకుండా ఉన్నాయి. గత బ్రిటీసు పాలనో ఉన్న దర్బారును చాలా కాలం నుండి అలాగే కొనసాగించారు. కాని మారుతున్న కాలాను గుణంగా రిజిస్ట్రారు కార్యాలయాల్లో దర్బారు వ్యవస్థను తొలగించాలనే లక్ష్యంతో మార్పులు చేపట్టారు. ముఖ ్యంగా నంద్యాల, రిజిస్టరు కార్యాలయం బూత్ బంగ్లాగా ఉండేది. ఏ అదికారి వచ్చిన సబ్ రిజిస్టారు కార్యాలయాన్ని అబివృద్ది చేయాలన్న అలోయన రాక పోవమడుతో బాదతాకరము ఇటీవల సాదారణ బదలీల్లో బాగంగా నాయబ్అబ్బుల సత్తార్ ప్రభుత్వం ఇక్కడికు పంపింది. దీనితో అయన కార్యాలయాన్ని ప్రక్షాలన చేయాలనే లక్ష్యంకు తోడు ప్రభుత్వం దర్బారు వ్యవస్థను తొలగించాలని అదేశించడముతో అయన అలోచనకు ప్రభుత్వం నిర్ణయం కలసి వచ్చింది. కార్యాలయాన ఇన



వచ్చే ప్రజసలకు అన్ని సౌకర్యాలు చకల్పించాలనే ప్రతిపాదనలకు అగనుగుణంగా నంద్యాల సబ్ రిజిస్టరు కార్యాలయం రూపురేఖలు మార్చి దానిక కొత్త అందా తలు తెచా ్చరు. అయితే అబ్దుల్ సత్తారఖ రాకను జీర్ణిం చుకోలేని కొందరు సబ్ రిజిస్ట్రారుకార్యాలయానిక తెప్పించుకోవడముతో విపలము అవ్వడము వల్ల బాదతో సబ్ రిజిస్ట్రారుఅబ్దుల సత్తారుపై అసూయతోనే రకరకాలు అరోపనలు చేశారు. కాని అయన దానిని లెక్క చేయక కార్యాలయాన్ని అబివృద్ది చేయాలనే ఒకే ఒక్క లక్ష్యంతో దాతల సహకారముతో దాని రూపురేఖలు మార్చి వేశారు కార్యాలయం మార్పుపై నేడు నంద్యాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు శబాష సత్తార్ అనే స్థాయికి వచ్చారు.



## బాల త్రిపుర సుందరి అలంకారములో అమ్మవారు



**ఎమ్మిగనూరు. అక్టోబర్03 ప్రభాతవార్త:** దేవి శరన్నవరాత్రి మహోత్సవ కార్యక్రమంలో భాగంగా స్థానిక కన్యకాపరమేశ్వరి దేవిని బాల త్రిపుర సుందరి అలంకారము లో అమ్మవారును తయారు చేశారు. ఈసందర్భంగా దేవాలయ కమిటి సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరికి ప్రత్యేక దర్శనాలు ఏర్పటుచేశారు. ముఖ్యంగా భక్తులు తమ మొక్కులును తీర్చోకోని అమ్మవారి దర్శనాని పోందారు. అదేవిధంగా పట్టణంలోని తేరుబజారు, వివర్స్‌కాలని తదితర ప్రాంతల్లలో పదిరోజులో భాగంగా గురువారం బాల త్రిపుర సుందరి అలంకారములతో అమ్మవార్లుకు ప్రత్యేక పూజలు వేద పండితుల మద్య చేసి భక్తులకు అక్షత్తులు, తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశ్వరింధించారు. అలగే 10రోజులు జరిగే ఉత్సవాలు రోజు రోజుకు ప్రత్యేక అలకారములతో పూజలు చేస్తమని కమిటి సభ్యులు తెలిపారు. కావునా భక్తులు అమ్మవారి సేవా కృపకు ప్రతిఒక్కరు పాత్రులగురని కమిటివారు కోరుతున్నారు.

## బాలా త్రిపుర సుందరీ అలకారంలో అమ్మవారు



**మిడుతూరు, అక్టోబర్03, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరులోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల పురస్కరించుకుని బాలత్రిపుర సుందరి అలంకారంలో కొలువుదీరారు. అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు చెలిల ంచుకున్నారు. దేవాలయంలో కొలువైన అమ్మవారికి అభిషేకంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గ్రామంలో నవదుర్గ మాతల ప్రతిమలను ఊరేగింపుగా వీధుల్లో తిరుగుతూ దేవాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ భూమా కృష్ణమోహన్, దొంతు కృష్ణమూర్తి, సత్యమయ్య, రోశయ్య, కటకం వెంకటేశ్వర్లు, దొంతు పరమయ్య, కాశయ్య, పాలయ్య, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## రైతులను గౌరవించండి ..

సకాలంలో శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నాం

: ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**నందికొట్కూరుటౌన్, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** దేశానికి అన్నం పెట్టే రైతన్న తమ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తే వారిని ప్రభుత్వ అధికారులు గౌరవించి సకాలంలో వారి పనులు చేయాలని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. గురువారం స్థానిక అత్మ కార్యాలయంలో వ్యవసాయశాఖ అధ్వర్యంలో సబ్సిడీపై శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సరైన సమయంలో ఒక్కసారి కూడా సబ్సీడీపై శనగ విత్తనాలు రైతులకు అందజేయలేదన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతన ్నల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పది రోజులు ముందుగానే రైతులకు సబ్సీడీపై విత్తనాలు అందజేస్తున్నామన్నారు. ఒక రైతుకు ఒక బస్తా నుంచి గరిష్టంగా 10 బస్తాల వరకు విత్తనాలు సబ్సిడీపై అందజేస్తామన్నారు. విత్తనాల పంపిణీ విషయంలో అధికారులు సమయ వేళలు తప్పనిసరిగా పాటించాలని, ఎవరి రెకమెండేషన్లు చెల్లవని, తాను కూడా విత్తనాలు కావాలంటే రైతులతో పాటే క్యూలైన్‌లో నిలుచుని తీసుకుంటానన్నారు. మిడుతూరు మండల తెదేపా కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ మార్కెట్‌యార్డులో మొక్కజొన్న కొనుగోళ్లను ప్రారంభించాలని కోరారు. జూపాడుబంగ్లా మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ రైతులకు శనగ విత్తనాలతో పాటు మినుములు కూడా సబ్సిడీపై అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, కౌన్సిలర్లు జాకీర్‌బాష, భాస్కరరెడ్డి, తెదెపా నాయకులు పలుచాని మహేశ్వరరెడ్డి, జెడిలు విజయ భాస్కర్, అంజనేయులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో ముగిసిన వేలంపాట

**బనగానపల్లె, అక్టోబర్3, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో గురువారం బహిరంగ వేలంపాట దేవాదాయశాఖ పర్యవేక్షణాధికి పి.హరిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి జి.కామేశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ కూల్‌డ్రింక్ షాప్ నిర్వహణ కోసం నిర్వహించిన వేలంపాటలో పి.ఆంజనేయులు రూ.3.42లక్షలకు దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి, ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల అడ్డుకట్ట వేయుటకు ప్రతి ఒక్కరికి అవగాహన చేయండి

-జిల్లా ఎస్పీ బిందు మాదవ్



**కర్నూలు విద్య, అక్టోబర్ 3, ప్రభాతవార్తః** సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయుటకు ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ బిందు మాదవ్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వ్యాస్ అడిటోరియంలో కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్స్ మరియు ప్రైవేట్ హాస్పిటల్స్ డాక్టర్లతో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలు చేశారు. సమస ్యలు వచ్చినప్పుడు పోలీసులు ఎలా స్పందిస్తున్నారు. ఎలా పనిచేస్తున్నారు అనే విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర ్భంగా జిల్లా ఎస్పీ బిందు మాదవ్ మాట్లాడుతూ పోలీస్, వైద్య, మున్సిపల్ శాఖలు 24 గంటలు సేవలందిస్తున్నాయన్నారు. మాదక ద్రవ్యాల బారినపడి విద్యార్థులు జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు తెలియజేయాలన్నారు. శిక్షలు పడే విధానం గురించి తెలియజేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మెడిసిన్ కళాశాలల్లో విద్యార్థులకు తెలియజేయాలన్నారు. కొరియర్ వచ్చిందని, లాటరీ తగిలిందని, గేమ్స్ ఆడితే డబ్బులు వస్తాయని, పెట్టుబడులు పెట్టండి డబుల్ చేస్తామని ఓటిపి ఫ్రాడ్స్ అని ఫేస్ బుక్ ప్రొఫైల్ మార్చి ఖాతాలు హ్యాక్ చేస్తున్నారని జాగ్రత్తగా ఉండాలని సైబర్ నేరగాళ్లు హర్యానా, డిల్లీ రాష్ట్రాల నుండి ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారన్నారు. సైబర్ నేరం బారినపడితే వెంటనే ఒక గంటలోపే 1930కి సమాచారం అందించాలన్నారు. ట్రాఫిక్ సమస ్యలు ఆటో డ్రైవర్లు రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలుగజేస్తున్నారని, గ్యాస్ సిలిండర్లు చిన్న చిన్న ఆటోలలో తరలిస్తున్నారని ప్రమాదం అని పబ్లిక్‌లో వచ్చే సమస్యలు మెడికల్ కళాశాల, హాస్టల్స్ వద్ద పోలీస్ భద్రత, పోలీస్ గస్తి వంటి విషయాలను గురించి వైద్యులు ఈసమావేశంలో జిల్లా ఎస్పీకి విన్నవించారు. ఈకార్యక్రమంలో కర్నూలులోని వివిధ హాస్పిటల్స్ డాక్టర్లు, డిఎంఅండ్‌హెచ్ఓ డా.భాస్కర్, కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ, ఐఎంఏ ప్రసిడెంట్ రామచంద్రనాయుడు, సెక్రెటరీ రాంమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పప్పుశనగ విత్తన పంపిణీ



**పత్తికొండ, అక్టోబరు 3, ప్రభాతవార్త** మండల పరిధిలోని హోసూరు గ్రామంలో ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు, టిడిపి జిల్లా నాయకులు సాంబశివారెడ్డిల చేతుల మీదుగా 25శాతం రాయితీతో పప్పుశనగ విత్తనాలు పంపిణీ చేసినట్లు వ్యవసాయ సంయుక్త సంచాలకులు మోహన్ విజయ్ కుమార్, వ్యవసాయాధికారి వెంకట్రాముడు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ శాఖ తరుపున 25శాతం రాయితీతో ధరలు నిర్ణయించి పప్పుశనగ అందిస్తుందన్నారు. రైతులకు సకాలంలో పప్పుశనగ విత్తనాలు అందించడం చాలా సంతోషకరమన్నారు. అలాగే వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ విత్తనశుద్ధి చేసుకుని విత్తనాల ద్వారా వ్యాప్తి చెందే తెగుళ్లను అరికట్టి రైతులు మంచి దిగుబడులు సాధించాలన్నారు. రైతులకు ఇంకా ఏమైన పప్పు శనగ విత్తనాలు అవసరమైన కూడా అధికారుల ద్వారా ప్రభుత్వం నుంచి తెప్పించే భాద్యత వహించి రైతులకు అండగా నిలుస్తామన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన విధంగా రైతులకు వారి పట్టా పాస్ పుస్తకంలో ఉన్న విస్తీర్ణం బట్టి పప్పు శనగ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమలో హోసూరు గ్రామ టిడిపి నాయకులు, బిజెపి నాయకులు బ్రహ్మయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి రియాజ్ భాషా, పంచాయతీ సెక్రటరీ, రైతుసేవా కేంద్రం సిబ్బంది శివ, రమేష్, హోసూరు తలారులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడు వెంకటేష్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

- గాలిమరం ఏజెన్సీ కోసం మాట్లాడుతున్న నారాయణ
- గాలిమరల కార్మికులకు అన్యాయం చేస్తే సహించం
- కంపెనీల చట్ట ప్రకారం వేతనాలు చెల్లించాలి





**ఆలూరు రూరల్, అక్టోబర్3, ప్రభాతవార్త:** ఆలూరు నియోజకవర్గంలోని మొలగవెల్లి, జోహపురం, జిల్లేడు బుడకల గ్రామంలో విండ్ పవర్ ఆధ ్వర్యంలో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేయాలని వారికి కేటాయించిన జీతభత్యాలల్లో కోతలు విధించకుండా పూర్తి వేతనాలు చెల్లిం చాలని ఎమ్మెల్యే అనుచరులు వెంక టేష్, చిన్న ఈరన్న, తిక్కన్న, లక్ష్మి రెడ్డి, గోవిందు గాలిమరల సబ్‌స్టేషన్ ముందు నిరసన చేపట్టారు. అయితే మొలగవెల్లి, జోహపురం గ్రామాల్లో ఏర్పాటుచేసిన గాలిమరల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో చాలా మంది కార్మికులు పనిచేస్తున్నారని ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ, పీఎఫ్ కల్పిస్తూ చేతికి రూ.22వేలు జీతం ఇవ్వాలని కాని దానికి విరుద్దంగా కొంత మంది టీడీపీ చోటా నాయకులు కమిషన్లు తీసుకుంటూ కార్మికుల పొట్టకొడుతూ కేవలం రూ.7500లు ఇస్తున్నారని ఇది సరైందికాదని వారన్నారు. కార్మికులకు పూర్తి వేతనం ఇచ్చే వరకు మా పోరాటం కొనసాగి స్తామని వారన్నారు. అలాగే వేతనాలు ఇవ్వకుండా గుంతకల్ ఎమ్మెల్యే ్య అనుచరులు మింగుతున్నారని అందుకే కంపెనీల పై చర్యలు తీసుకోవాలని వెళితే ఇష్టానుసారంగా మాట్లాడారన్నారు. కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేయాలని వైసీపీ నాయకులు కోరారు. ఆలూరు నియోజకవర్గంలోని గాలిమరల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో హోమ్స్ గాలిమరల అధికారుల పై దాడి చేశారని సమాచారంతో గుమ్మనూరు నారాయణ అక్కడికి చేరుకుని వారు మాట్లాడుతూ 2014లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఈ గాలిమరలను ఏర్పాటైందన్నారు. 11 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకోని మూలన కూర్చుంటే ఆలూరు ఎమ్మెల్యే మాత్రం నేనున్నానంటూ రౌడీషీటర్లను పంపి టీడీపీ కార్యకర్తల పై హోమ్ ్స కంపెనీ పై దాడిచేస్తూ అందరిని భయభ్రాంతులకు గురిచేస్తున్నరన్నారు. ఇలా ఉంటే నియోజకవర్గానికి ఏ ప్రైవేట్ కంపెనీ రావాన్నారు. ఇలాంటి వారి పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ నారాయణ అన్నారు.

## బన్నీ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోండి

- సీఐ శ్రీనివాసులు



**హోళగుంద, అక్టోబర్3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన శ్రీ మాలమల్లేశ్వరస్వామి బన్నీ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని కొత్తపేట గ్రామంలో ప్రజలకు అవగాహన సదస ్స ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలూరు సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ దేవరగట్టులో సీసీ కెమెరాలు, విద్యుత్ దీపాలు ఉంటాయని ఎవరైనా ఘర్షణలకు పాల్పడితే, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని గ్రామ ప్రజలకు తెలియజేశారు. దేవరగట్టు బన్నీ ఉత్సవాలు 24గంటలు సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సాయి విశ్వతేజ

**కొలిమిగుండ్ల, అక్టోబర్3, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం డిప్యూటీ తహసీల్దార్‌గా సాయి విశ్వతేజ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు కొలిమిగుండ్లలో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న నాగేశ్వరరెడ్డిని బనగానపల్లె సీఎస్‌డీటీగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో డిప్యూటీ తహసీల్దార్‌గా సాయి విశ్వతేజ బదిలీ పై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన డీటీ సాయి విశ్వతేజను ఏఎస్‌వో భాస్కర్‌రెడ్డి, వీఆర్వోలు ప్రసాదరెడ్డి, నారాయణరెడ్డి, గూడుభై, సుబ్బరాయుడు, రెవెన్యూ సిబ్బంది ఆహ్వానం పలికి శాలువకప్పి సన్మానం చేశారు.



## ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రులు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- శైలపుత్రిగా దర్శనమిచ్చిన నందవరం చౌడేశ్వరిమాత
- బాలత్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన వాసవిమాత
- మండపాల్లో కొలువైన అమ్మవారి ప్రతిమలకు పూజలు

**బనగానపల్లె, అక్టోబర్3, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం పరిసర గ్రామాల్లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ ఏడాది మొదటిసారిగా పట్టణంలో పలుచోట్ల అమ్మవారి మండపాలను ఏర్పాటుచేసి దుర్గాదేవి ప్రతిమలను కూర్చోబెట్టి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా మండలంలోని నందవరం గ్రామంలో శ్రీ కాశివిశాలాక్షి ప్రతిరూపమైన శ్రీ చౌడేశ్వరిదేవి దేవస్థానంలో గురువారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారు శైలపుత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు బాలత్రిపుర సుందరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక అయ్యప్పస్వామి దేవస్థానంలో శ్రీ గాయత్రి మాత మొదటి రోజు బాలత్రిపుర సుందరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ



సందర్భంగా అమ్మవారికి లలిత సహస్రనామ పారాయణ అష్టోత్తర పూజలు నిర్వహించారు.